www.suryaa.news
ఎడిటర్ : నల్లవెల్లి కార్తీక్ కుమార్

ప్రభాత సూర్య

తెలుగు జాతీయ దిన పత్రిక

వెల రూ.5/ - పేజీలు : 10 ఆదివారం 4 మే 2025 సంపుటి: 01, సంచిక : 02

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## స్కాములు చేసిన వారిని వదలం..

**మహబూబాబాద్:** గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో స్కీముల పేరుతో స్కాములు చేసిన వారిని వదలమని మంత్రి సీతక్క హెచ్చరించారు. శనివారం కొత్తగూడ మండలం బత్తులపల్లిలో మంత్రి సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. గొర్రెల పంపిణీ స్కీములో డబ్బులు తీసుకున్న వారిని ముక్కుపిండి వసూల్ చేస్తామని అన్నారు. తమ ప్రభుత్వంలో ఈ గొర్రెల పథకాన్ని వినుత్నంగా అమలు చేస్తామని ప్రకటించారు. రామప్ప వరల్డ్ హెరిటేజ్ కాబట్టి ప్రపంచ దేశాల సుందరీమణులను ఆహ్వానిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. బడుగు బలహీనవర్గాలకు చెందిన నేత దామోదర సంజీవయ్య అని టీపీసీసీ మాజీ చీఫ్ వీ. హనుమంతురావు కొనియాడారు. శనివారం నాడు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు.

## నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలి

**హైదరాబాద్:** గృహ నిర్మాణ శాఖకు మంచి పేరు తేవాలని ఇంజినీర్లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. ఎక్కడ తప్పు జరగకుండా చూసే బాధ్యత ఇంజినీర్లదే అన్నారు. న్యాక్‌లో 390 మంది అసిస్టెంట్ ఇంజినీర్లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ల శాఖలో పదోన్నతి పొందిన వారికి మంత్రి ఆర్డర్ కాపీలు అందజేసి మాట్లాడారు. "తప్పు జరిగిందని చెబితే చాలు.. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. టోల్‌ఫ్రీ నెంబర్ ఇస్తాం.. దానికి ఫోన్ చేసి వివరాలు చెప్పవచ్చు. నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలి.. దీనిలో మరో మాట లేదు. ఇళ్ల నిర్మాణంలో ఆధునిక సాంకేతికత వాడుతున్నాం. ఫేజ్-1 నుంచి ఫేజ్-4 వరకు జాగ్రత్తగా సిఫారసు చేయాలి. అర్హులను ఎంపిక చేసేటప్పుడు అన్ని విషయాలూ పరిశీలించాలి.

# యాసంగి సన్నాలకూ రూ.500 బోనస్



- అకాల వర్షాలకు తడిచిన ధాన్యాన్నీ కొంటాం
- రెండేళ్లలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేస్తాం
- ఆరు లక్షల ఎకరాలకు సాగునీరిస్తాం: ఉత్తమ్
- ఒక ఏడాదిలో ఇంతగా ధాన్యం దిగుబడి రావటం రికార్డు
- ఏటా సుమారు రూ.16వేల కోట్లతో కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించి ధాన్యాన్ని సేకరిస్తున్నాం

**హైదరాబాద్**

యాసంగిలో పండిన సన్న రకం ధాన్యానికి కూడా క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని, వానాకాలం తరహాలోనే ప్రోత్సాహాన్ని కొనసాగిస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం హనుమకొండ జిల్లా దేవన్నపేటలో దేవాదుల పంప్‌హౌస్ వద్ద మోటర్లను, ధర్మసాగర్ వద్ద దేవాదుల టన్నెల్ పనులు, వరంగల్ భద్రాకాళి చెరువు మట్టి పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, పౌరసరఫరాలశాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో పండని విధంగా తెలంగాణలో 2024-25లో ఖరీఫ్‌లో 153 లక్షల మెట్రిక్ టన్నులు, యాసంగిలో 125 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని చెప్పారు. ఒక ఏడాదిలో ఇంతగా ధాన్యం దిగుబడి రావటం రికార్డు అని పేర్కొన్నారు. ఏటా సుమారు రూ.16వేల కోట్లతో కొను గోలు కేంద్రాల ద్వారా రైతులు పండించి - మిగతా2లో



### కాంగ్రెస్ కుల సర్వేతో
# బీసీలకు అన్యాయం


- రేవంత్ సర్కారు చేసింది కులాల సర్వే మాత్రమే
- బీఆర్ఎస్ నేతలు ఒకరు రిటైర్, మరొకరు లీవ్, ఇంకొకరు రెస్టులో..
- 5న రాష్ట్రంలో రూ.5 వేల కోట్ల రోడ్ల పనులకు శ్రీకారం
- ప్రారంభించనున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వెల్లడి



## ఉగ్రవాదంపై నిర్ణయాత్మక చర్యలు

- ముష్కరులను, వారి మద్దతుదారులను వదిలిపెట్టం
- ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటన
- అంగోలా అధ్యక్షుడు లోరెన్సోతో సమావేశం
- ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం చేసుకోవాలని నిర్ణయం

3



## ఉగ్రవాదుల పాపాలు పండాయి

- ఇక వారికి నరకమే గతి: ఫరూక్ అబ్దుల్లా
- ఉగ్ర దాడిపై జమ్మూకశ్మీర్ మాజీ సీఎం వ్యాఖ్యలు
- పహల్గాంలో పర్యటన.. టూరిస్టులతో సంభాషణ

3

## నేడు నీట్ యూజీ..

- కాపీయింగ్ అరికట్టేందుకు ఏఐ వినియోగం
- ఒక తప్పు సమాధానినికి ఒక మార్కు కోల్పోయినట్టే

3




### విద్యుత్ వినియోగంలో
# ధూంధాం!

- రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లను దాటేసిన తెలంగాణ
- మార్చిలో 9,951 మిలియన్ యూనిట్ల వాడకం
- దేశంలో 6వ స్థానంలో రాష్ట్రం
- కేంద్ర విద్యుత్ మండలి తాజా నివేదికలో వెల్లడి
- ఇక తెలంగాణలో రోజువారీ గరిష్ఠ డిమాండు సైతం 2025 మార్చి 20న అత్యధికంగా 17,162 మెగావాట్లుగా నమోదు



**హైదరాబాద్**

విద్యుత్ వినియోగంలో పెద్ద రాష్ట్రాలను సైతం వెనక్కి నెట్టి తెలంగాణ దూసుకెళుతోంది. జనాభా, వైశాల్యాల పరంగా పెద్దవైన రాజస్థాన్, మధ్యప్రదేశ్, బిహార్, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాలకన్నా మార్చిలో తెలంగాణలో అధిక కరెంటు వినియోగం నమోదైంది. దేశంలో తెలంగాణ 6వ స్థానంలో ఉన్నట్లు కేంద్ర విద్యుత్ మండలి (సీఈఏ) తాజా నివేదిక-2024-25లో వెల్లడించింది. ఈ ఏడాది - మిగతా2లో



# దిగుమతులు బంద్

- పోస్టల్ సేవలు కూడా
- పాక్‌కు మరిన్ని షాక్‌లు
- దాయాది నౌకలకు నో ఎంట్రీ
- ఐఎంఎఫ్ రుణాన్ని అడ్డుకుంటోంది
- భారత్ చర్యలపై పాక్ ఆక్రోశం

వివరాలు 3లో..




2

### విస్తీర్ణం పెరిగితే
# కేంద్రసాయం కట్!

- మాటమార్చిన రాష్ట్ర ప్రభుత్వం..
- ఇందిరమ్మ ఇల్లు 600 చ.అ. దాటొద్దంటూ షరతు..
- అయోమయంలో లబ్ధిదారులు

## అందాల వేడుకలు.. ముస్తాబవుతున్న వేదికలు

- తుది దశకు మిస్ వరల్డ్ పోటీల ఏర్పాట్లు
- హైదరాబాద్‌కు చేరుకున్న మిస్‌వరల్డ్ ఛైర్‌పర్సన్
- 17న రామోజీ ఫిల్మ్‌సిటీకి సుందరీమణులు
- సాగర్, రామప్ప, యాదాద్రి, పోచంపల్లి, పిల్లలమర్రి సైతం సందర్శించేలా ప్రణాళిక




**హైదరాబాద్**

ప్రపంచ సుందరి పోటీలకు భాగ్యనగరం సంసిద్ధమవుతోంది. ప్రతిష్ఠాత్మక పోటీలను నిర్వహించే అవకాశాన్ని చేజిక్కించుకున్న హైదరాబాద్‌లో సుమారు మూడు వారాలపాటు 120 దేశాలకు చెందిన అందాలభామలు సందడి చేయనున్నారు. ఇందుకు తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆయా వేదికల్లో చేపట్టిన ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. ఈ నెల - మిగతా2లో

# అందాల వేడుకలు.. ముస్తాబవుతున్న వేదికలు

-మొదటిపేజీ తరువాయి

8లోపు పోటీల్లో పాల్గొంటున్న వివిధ దేశాల సుందరీమణులు హైదరాబాద్ చేరుకోనున్నారు. ఈ నెల 10న గచ్చిబౌలి స్టేడియంలో పోటీలు ప్రారంభం కానున్నాయి. మే 31న ఫైనల్ జరగనుంది. 120 దేశాల సుందరీమణులు రెండు బృందాలుగా వేర్వేరు కార్యక్రమాల్లో భాగస్వాములు కానున్నారు. మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ, ఛైర్‌పర్సన్ జూలియో ఈవెలిన్ మోర్లీ శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చారు. శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు ఆమెకు సంప్రదాయరీతిలో స్వాగతం పలికారు. పోటీలకు జరుగుతున్న ఏర్పాట్లను ఆమె పరిశీలించనున్నారు.




**సాయంత్రం వేళల్లోనే అధిక కార్యక్రమాలు..**

వేసవి తీవ్రత, వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని కార్యక్రమాల నిర్వహణ సమయాలపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నట్లు రాష్ట్ర పర్యాటకశాఖ అధికారులు పేర్కొన్నారు. సాయంత్రం 4.30 గంటల తర్వాతే అత్యధిక కార్యక్రమాలు ఉన్నాయి. ఇండోర్ కార్యక్రమాలు మాత్రం మూడు రోజులపాటు ఉదయం జరగనున్నాయి. తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ, మిస్ వరల్డ్ లిమిటెడ్ సంయుక్తంగా వీటిని నిర్వహిస్తున్నాయి. 120 దేశాల సుందరీమణులు ఈ నెల 17న సాయంత్రం రామోజీ ఫిల్మ్ సిటీని సందర్శిస్తారు. నాగార్జునసాగర్ సమీపంలోని బుద్ధవనం ప్రాజెక్టు, రామప్ప దేవాలయం, వరంగల్ వేయి స్తంభాలగుడి, ఓరుగల్లు కోట, యాదాద్రి ఆలయం, పోచంపల్లి, పిల్లలమర్రిని సందర్శించనున్నారు. మిగిలిన కార్యక్రమాలకు హైదరాబాద్‌లోని చార్మినార్, చౌమొహల్లా ప్యాలెస్, గచ్చిబౌలి స్టేడియం, హైటెక్స్, శిల్పారామం, శిల్పకళావేదిక ఇతర ప్రాంతాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు.

**ప్రధాన కార్యక్రమాల షెడ్యూల్**

మే 10: తెలంగాణ జానపద, గిరిజన నృత్యాలతో అట్టహాసంగా పోటీలు ప్రారంభం
12: నాగార్జునసాగర్... బుద్ధవనం ప్రాజెక్టు సందర్శన
13: చార్మినార్ లాడ్‌బజార్‌లో హెరిటేజ్ వాక్. అదే రోజు చౌమ్మొహల్లా ప్యాలెస్‌లో మ్యూజికల్ కాన్సర్ట్, వెల్‌కం డిన్నర్
14: ఒక బృందం వరంగల్ వేయిస్తంభాలగుడి, వరంగల్ కోట సందర్శన. మరో బృందం రామప్ప ఆలయ సందర్శన.
15: ఒక బృందం యాదాద్రి ఆలయ సందర్శన. రెండో బృందం పోచంపల్లి సందర్శన
16: ఒక బృందం మెడికల్ టూరిజంలో భాగంగా ఏఐజీ ఆసుపత్రి సందర్శన. మరో బృందం మహబూబ్‌నగర్ జిల్లాలోని పిల్లలమర్రి, ఎకోటూరిజం పార్కు సందర్శన
17: ఉదయం ప్రపంచసుందరి పోటీదారులకు స్పోర్ట్స్ ఫైనల్ , సుందరీమణుల రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన
18: తెలంగాణ సచివాలయం సందర్శన, తెలంగాణ ప్రగతిపథంపై కార్యక్రమం ్య తెలంగాణ పోలీసు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సందర్శన– తెలంగాణలో పర్యాటకుల భద్రతకు ఇస్తున్న ప్రాధాన్యం, కార్యక్రమాల వివరణ
20, 21: టీహబ్ సందర్శన, ఖండాలవారీగా ఎంపిక ప్రక్రియ
21: ఒక బృందం ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌ను తిలకిస్తుంది. మరో బృందం శిల్పారామంలో ఆర్ట్స్, క్రాఫ్ట్స్ వర్క్‌షాపులో పాల్గొంటుంది.
22: మిస్‌వరల్డ్ టాలెంట్ ఫైనల్
23: మిస్‌వరల్డ్ హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ఫైనల్
26: హైటెక్స్ వేదికగా బ్యూటీ విత్ పర్పస్, గాలా డిన్నర్
31: హైటెక్స్ వేదికగా మిస్‌వరల్డ్ ఫైనల్ పోటీ
జూన్ 2: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం, మిస్ వరల్డ్ విజేత రాజ్‌భవన్‌లో గవర్నర్, సీఎంని కలుస్తారు. రాజ్‌భవన్‌లో హై టీ.

**మిస్‌వరల్డ్ పోటీలకు పకడ్బందీ భద్రత: డీజీపీ**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న మిస్‌వరల్డ్ పోటీలకు పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేయాలని డీజీపీ డా.జితేందర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ విషయమై శుక్రవారం తన కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో డీజీపీ మాట్లాడుతూ.. మిస్‌వరల్డ్ పోటీలకు దాదాపు 120 దేశాల నుంచి పోటీదారులు రానున్నారని, ఇప్పటివరకు 116 దేశాల పోటీదారుల నుంచి సమాచారం వచ్చిందని, శుక్రవారం నుంచే అతిథుల రాక ఆరంభమైందని తెలిపారు. ఈ నెల 10న మిస్ వరల్డ్ ప్రారంభ కార్యక్రమం గచ్చిబౌలి స్టేడియంలో జరుగుతుందన్నారు. మిస్‌వరల్డ్ షెడ్యూల్‌లో భాగంగా పోటీదారులు రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలను సందర్శిస్తారని, ఆయా ప్రాంతాల్లో తగిన భద్రత కల్పించాలని ఆదేశించారు. సమీక్షలో అదనపు డీజీపీలు మహేశ్ భగవత్, నాగిరెడ్డి, మిస్‌వరల్డ్ పోటీలకు పోలీస్‌శాఖ తరపున నోడల్ ఆఫీసర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విస్తీర్ణం పెరిగితే కేంద్రసాయం కట్!

హైదరాబాద్

ఇందిరమ్మ ఇండ్ల వైశాల్యాన్ని కుదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అకస్మాత్తుగా నిర్ణయం తీసుకోవడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. మొదట 350 చదరపు అడుగులకు తగ్గకుండా ఎంత విస్తీర్ణంలోనైనా నిర్మించుకోవచ్చని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం, తాజాగా 600 చదరపు అడుగులకు మించరాదని, ఒకవేళ మించితే ఇంటి నిర్మాణం ప్రారంభమైనా రద్దుచేస్తామని స్పష్టం చేసింది. కేంద్ర నిబంధనలే ఇందుకు కారణమని తెలిసింది. కేంద్ర నిబంధనల ప్రకారం ఇండ్ల నిర్మాణం లేకుంటే ఆర్థికసాయం అందే అవకాశం లేదు. ఈ నేపథ్యంలోనే రేవంత్ ప్రభుత్వం అకస్మాత్తుగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. నిరుపేదలకు మాత్రమే ఇండ్లు మంజూరయ్యేలా కేంద్ర ప్రభుత్వం పీఎంఏవై నిబంధనలను రూపొందించింది. కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నది. పీఎంఏవై (అర్బన్), పీఎంఏవై (గ్రామీణ్) పేరుతో రెండు విధాలుగా కేంద్రం ఈ పథకాన్ని అమలు చేస్తున్నది.గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో యూనిట్‌కు రూ. 1.2 లక్షలు, కొండ ప్రాంతాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలకు రూ.1.3 లక్షల చొప్పున కేంద్రం సాయం అందిస్తున్నది. పట్టణ ప్రాంతాల్లో అయితే రూ. 2.5 లక్షల వరకు ఆర్థికసాయం అందిస్తున్నది. అర్బన్‌లో ఇంటి వైశాల్యం 30 చ.మీ., గరిష్ఠంగా 45 చ.మీ. మించరాదు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి వైశాల్యం 25 చదరపు మీటర్లకు తగ్గకుండా ఉండాలన్న నిబంధన ఉన్నది. ఇంతకంటే ఎక్కువ వైశాల్యంలో నిర్మించాలనుకుంటే కేంద్ర గృహ నిర్మాణ మంత్రిత్వశాఖ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు నిరుడు చివర్లోనే కేంద్రం స్పష్టమైన నిబంధనలు విడుదల చేసింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం దీనిని గుర్తించకుండా ఎంత వైశాల్యంలోనైనా నిర్మించుకోవచ్చని మొదట చెప్పింది. మొదటి విడత ఇండ్ల నిర్మాణం మొదలయ్యాక కేంద్ర సాయం కోసం దరఖాస్తు చేసిన సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిబంధనలు చూసుకుని జరిగిన పొరపాటును గుర్తించింది.

**ఇప్పుడేం చేద్దాం?**

ఈ ఏడాది 4.5 లక్షల ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 72,045 ఇండ్లను మంజూరు చేసింది. ఇందులో చాలావరకు గ్రౌండ్ అయ్యాయి. ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం పునాదులు పూర్తయ్యాక మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ విడుదల చేయాల్సి ఉంది. అయితే కొన్ని ఇండ్లు 600 చదరపు అడుగులకన్నా అధికంగా ఉండటంతో వాటికి కేంద్రం నుంచి నిధులు విడుదలయ్యే అవకాశం లేకుండా పోయింది. దీంతో ఏమి చేయాలో అర్థంకాక రాష్ట్ర ప్రభుత్వం తలపట్టుకుంటున్నది. అదనపు వైశాల్యంలో నిర్మించుకున్న ఇండ్లను రద్దుచేయాలా? లేక కేంద్రంతో సంబంధం లేకుండా రూ. 5 లక్షలు మొత్తం తమ ఖజానా నుంచే ఇవ్వాలా? అన్న విషయాన్ని తేల్చుకోలేకపోతున్నది.

**పట్టణ ప్రాంతాలకు అధిక సాయం**

గ్రామీణ ప్రాంతాలతో పోల్చుకుంటే పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం అధికంగా నిధులు విడుదల చేస్తున్నది. గృహనిర్మాణ పథకంలో




సైతం పట్టణ ప్రాంతాల్లో ఒక్కో యూనిట్‌కు రూ. 2.5 లక్షలుగా ఆర్థిక సాయం అందిస్తున్నది. తెలంగాణలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు కలిపి మొత్తం 147 పట్టణ స్థానిక సంస్థలు ఉన్నాయి. ఇందులో జీహెచ్‌ఎంసీ, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, రామగుండం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, ఖమ్మం తదితర 15 మున్సిపల్ కార్పొరేషన్లు కాగా, 131మున్సిపాలిటీలు ఉన్నాయి. దీంతో పీఎంఏవై(అర్బన్)లో భాగంగా ఈ ప్రాంతాల్లో మంజూరయ్యే ఇండ్లకు ఒక్కో యూనిట్‌కు రూ. 2.5 లక్షల చొప్పున సాయం అందుతుంది. గ్రామీణ ప్రాంతాలతో పోల్చుకుంటే పట్టణాల్లో నిర్మించే ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వంపై తక్కువ భారం పడుతుంది.

**రూ. 5 లక్షలు**

ఇస్తున్నది మేమే పేదల ఇండ్లకు యూనిట్‌కు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్న దేశంలోని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రూ.22 వేల కోట్లతో ఏడాదికి 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపికను త్వరలోనే పూర్తిచేస్తామని, పైలట్ గ్రామాల్లో ఇప్పటికే ఇండ్ల నిర్మాణం చురుగ్గా సాగుతున్నదని వివరించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్(న్యాక్‌లో) శిక్షణ పూర్తిచేసుకున్న 350 మంది గృహనిర్మాణ సంస్థ ఔట్‌సోర్సింగ్ ఇంజినీర్లకు శనివారం మంత్రి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఒక్కరికే రూ. 5 లక్షలు అందిస్తున్న పథకం లేదని చెప్పారు. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు సైతం కేంద్రం ఇచ్చే నిధులతోనే సరిపెడుతున్నాయని పేర్కొన్నారు. వివిధ దశల్లో నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు ప్రతీ సోమవారం చెల్లింపులు చేస్తున్నామని మంత్రి వివరించారు.

**ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామస్థుల ధర్నా**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పేదలమైన తమకు అన్యాయం చేసిండ్రని కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం హత్తిని గ్రామస్థులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గ్రామ సభలు నిర్వహించకుండానే కాంగ్రెస్ నాయకులు, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు, కార్యదర్శులు కుమ్మక్కై డబ్బులు తీసుకొని వారికి నచ్చిన వాళ్లకు ఇండ్లు కేటాయించారని ఆరోపించారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. %–%

దహెగాం

సారూ.. నేను చచ్చిపోకముందే ఇల్లు ఇప్పించండి 'నాకు గుండె జబ్బు ఉంది.. నేను ఎప్పుడు చనిపోతానో తెలియదు, నేను చనిపోకముందే నా కుటుంబానికి ఇల్లు ఉండాలన్నదే కోరిక.. ఇందిరమ్మ ఇండ్ల మొదటి జాబితాలో ఇవ్వలే.. రెండో జాబితాలో వస్తుందని ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెప్తున్నరు.. అధికారులు దయచేసి ఇల్లు ఇప్పించండి సారూ..' అని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గిరిపురం గ్రామానికి చెందిన షేక్ పాషా అధికారులను దీనంగా వేడుకున్నాడు. ఇందిరమ్మ లిస్టులో నా పేరు 17వ నంబర్‌లో ఉంది.. మా గ్రామంలో 16 ఇండ్లు మాత్రమే మంజూరు చేశారు. నాకు రెండో లిస్టులో ఇల్లు ఇస్తామని చెప్పి 16మంది పేర్లను ప్రకటించారు. కానీ నాకంటే పేదలు ఎవరైనా ఉంటే ఇవ్వండి లేదా నాకు ఇవ్వండి..' అని రోదిస్తూ షేక్‌పాషా వేడుకుంటున్నాడు

భట్టి సారూ.. ఇల్లు ఉన్న వారికేనా మాకు ఇవ్వరా?

'భట్టి సారూ.. ఇల్లు ఉన్న వారికే మళ్లీ మళ్లీ ఇల్లు ఇస్తున్నారు. లేని వారికి ఇవ్వరా? మాలాంటి పేదవారికి ఇల్లు ఇవ్వకపోతే ఎలా సార్' అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను పలువురు మహిళలు నిలదీశారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న భట్టిని కొం దరు మహిళలు కలిసి ఇండ్ల సమస్య గురించి విన్నవించారు. ఇప్పటికీ ఎవరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూ రు కాలేదని, ఎవరో చెప్పిన మాటలు నమ్మొద్దని డిప్యూటీ సీఎం భట్టి మహిళలకు చెప్పారు.

**ఇండ్ల కోసం ట్యాంకు ఎక్కి నిరసన**

జూలూరుపాడు: ఇందిరమ్మ ఇండ్ల జాబితా నుంచి అనర్హుల పేర్లు తొలగించి.. అర్హులకే ఇండ్లు కేటాయించాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం బేతాళపాడు పంచాయతీ పరిధిలోని రేగళ్లతండాకు చెందిన గిరిజనులు శనివారం వాటర్ ట్యాంకు ఎక్కి నిరసన తెలిపారు. పేదలకు ఇండ్లు కేటాయించకుండా ఆస్తులు ఉన్న వారికి కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. అనర్హులకు కేటాయించిన ఇండ్లను రద్దు చేసే వరకు కిందికి దిగేది లేదని భీష్మించారు. పోలీసులు అక్కడికి చేరుకుని ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో కిందకు దిగి నిరసన విరమించారు.

**నేను కాంగ్రెస్ కార్యకర్తనే.. నాకూ ఇల్లియ్యలే..**

'నేను కాంగ్రెస్ కార్యకర్తనే. పార్టీ అధికారంలోకొస్తే ఇందిరమ్మ ఇల్లు వస్తదని అశపడ్డ. డోర్నకల్ ఎమ్మెల్యేగా రాంచంద్రునాయక్ గెలవగానే కురవి వీరభద్రస్వామికి తలనీలాలిచ్చిన.. నాకు మాత్రం ఇల్లు ఇయ్యలే' అని మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారానికి చెందిన చల్లమల్ల సోమయ్య ఆవేదన వ్యక్తంచేస్తున్నాడు. తనకు ఇల్లివ్వాలని మొరపెట్టుకుంటున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## యాసంగి సన్నాలకూ రూ.500 బోనస్

-మొదటిపేజీ తరువాయి

ధాన్యాన్ని సేకరిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్నీ కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. రేషన్ షాపుల ద్వారా పేదలకు సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్‌కార్డులు ఇస్తున్నామని తెలిపారు. గత పదేళ్లలో రేషన్‌కార్డుల్లో తొలిగింపులు చేశారని కానీ, కొత్తగా కార్డులిచ్చింది లేదన్నారు. రెండేళ్లలో దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం 2.50లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, మిగిలిపోయిన భూసేకరణతో పాటు ఇతర పనులన్నీ పూర్తి చేసి ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం సమ్మక్క బ్యారేజీకి ఛత్తీసగఢ్ రాష్ట్రం నుంచి ఎన్‌వోసీ తీసుకోలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఛత్తీసగఢ్ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామని, త్వరలోనే అక్కడి నుంచి ఎన్‌వోసీ వస్తుందని తెలిపారు.ప్రతి ఏటా రూ.23 కోట్లు ఖర్చు చేస్తూ, కొత్తగా ఐదారు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రణాళికతో ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కుల సర్వేతో బీసీలకు అన్యాయం

హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేయలేదని, కులాల సర్వే మాత్రమే చేసిందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జీ కిషన్‌రెడ్డి విమర్శించారు. ఈ కులాల సర్వేతో ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి.. బీసీలకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆరోపించారు. శనివారం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కులగణన చట్టం ఆధారంగా జనాభా లెక్కలతోపాటు పక్కాగా కులగణనను చేపట్టనుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ నేతల విమర్శలను ఆయన తిప్పికొట్టారు. 'బీఆర్‌ఎస్ నేతల్లో ఒకరు రిటైర్మెంట్‌లో ఉన్నారు. ఒకరు లీవ్‌లో ఉన్నారు. ఒకరు నడుము విరగ్గొట్టుకొని రెస్ట్‌లో ఉన్నారు (కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్‌లను ఉద్దేశించి)'అని ఎద్దేవా చేశారు.

**5న రూ.5 వేల కోట్ల పనులకు ప్రారంబోత్సవాలు**

ఈ నెల 5న ఆదిలాబాద్, హైదరాబాద్‌లో రూ.5,416 కోట్లతో చేపట్టిన 26 ప్రాజెక్టుల పనులకు కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంకోత్సవాలు, శంఖుస్థాపనలు చేస్తారని కిషన్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తారని వెల్లడించారు. తెలంగాణతో ముడిపడి ఉన్న 5 కారిడార్ల నిర్మాణానికి కేంద్రం లక్ష కోట్లు ఖర్చు చేస్తోందని చెప్పారు. 2014 వరకు తెలంగాణలో 2,500 కి.మీ జాతీయ రహదారులుంటే, ప్రస్తుతం 5,200 కి.మీలకు పెంచామని వెల్లడించారు. హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిని ఆరు లేన్లుగా విస్తరించనున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంత త్వరగా భూములను అప్పగిస్తే.. అంత వేగంగా రోడ్ల నిర్మాణం పూర్తిచేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 32 జిల్లా కేంద్రాల గుండా జాతీయ రహదారులు వెళ్తున్నాయని చెప్పారు.

## విద్యుత్ వినియోగంలో ధూంధాం!



-మొదటిపేజీ తరువాయి

మార్చిలో అత్యధికంగా మహారాష్ట్ర 20,400 మిలియన్ యూనిట్ల(మి.యూ.) వినియోగంతో తొలిస్థానం సాధించగా దాని తర్వాత వరుసగా గుజరాత్(13,985), తమిళనాడు(11,676), ఉత్తర్‌ప్రదేశ్(11,395), కర్ణాటక(10,496), తెలంగాణ(9,951) నిలిచాయి. తెలంగాణలో 2024 మార్చిలో 9,009 మి.యూ.లను వినియోగించగా సరిగ్గా ఏడాది తర్వాత 10.5% వృద్ధి నమోదవడం గమనార్హం. తమిళనాడులో వినియోగం 11,929 నుంచి 11,676 మి.యూ.లకు పడిపోవడంతో వృద్ధిరేటు మైనస్ 2.1%గా నమోదైంది.

**ఇక్కడే రెండంకెల వృద్ధి**

పరిశ్రమలు, వ్యవసాయం, ఇళ్లలో కరెంటు వాడకం అధికమైనందునే తెలంగాణలో వృద్ధిరేటు రెండంకెల స్థాయిని దాటినట్లు సీఈఏ వివరించింది. అభివృద్ధి చెందిన రాష్ట్రాలుగా పేరున్న మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, పంజాబ్‌లలో ఈ స్థాయి వృద్ధిరేటు లేకపోవడం గమనార్హం. ఇక తెలంగాణలో రోజువారీ గరిష్ఠ డిమాండు సైతం 2025 మార్చి 20న అత్యధికంగా 17,162 మెగావాట్లుగా నమోదైంది. అంతకుముందు ఈ రికార్డు 2024 మార్చి 8న 15,623 మెగావాట్లుగా ఉన్నట్లు సీఈఏ వివరించింది. వ్యవసాయానికి తెలంగాణలో 24 గంటల ఉచిత సరఫరా ఉన్నందున డిమాండు, వినియోగంలో వృద్ధిరేటు అధికంగా ఉంటోంది. ఏటా మార్చిలో రబీ పంటలు సాగులో ఉంటాయి. రాష్ట్రంలో 29 లక్షలకుపైగా ఉన్న వ్యవసాయ బోర్లను మార్చిలో అధికంగా వాడటంతో డిమాండు రికార్డు స్థాయిలో పెరుగుతోంది.

**ఆశలు రేపుతున్న హరిత ఇంధనం**

దేశంలో పునరుద్ధరణీయ/హరిత ఇంధనం(రెన్యూవబుల్ ఎనర్జీ–ఆర్‌ఈ) ఉత్పత్తి రికార్డు స్థాయిలో పెరుగుతున్నట్లు సీఈఏ తెలిపింది. దేశవ్యాప్తంగా ఈ విద్యుదుత్పత్తి 2024 మార్చిలో 26.30 బిలియన్ యూనిట్లు(బీయూ) ఉండగా ఏడాది వ్యవధిలోనే 25.11% అదనంగా పెరిగి 32.90 బీయూలుగా నమోదైంది. ఇందులో సౌరవిద్యుత్ వాటా ఎక్కువగా ఉంది. సంప్రదాయ థర్మల్ విద్యుదుత్పత్తి పెరుగుదల 3.70% మాత్రమే ఉండటం గమనార్హం. ఒక బీయూ అంటే వంద కోట్ల యూనిట్లు. 2024–25లో దేశవ్యాప్తంగా మొత్తం 1,829.69 బీయూల కరెంటు ఉత్పత్తవగా అది 2023–24లో 1,739 బీయూలుగా నమోదైంది. ఏడాది వ్యవధిలో అన్ని రకాల విద్యుదుత్పత్తి 5.21% అదనంగా పెరిగింది. దేశవ్యాప్తంగా అన్ని రకాల విద్యుత్ ప్లాంట్ల స్థాపిత ఉత్పత్తి సామర్థ్యం 4,75,211.80 మెగావాట్లకు చేరింది. ఇందులో ఆర్‌ఈ ప్లాంట్ల సామర్థ్యం 2.20 లక్షల మెగావాట్లు. దీన్ని 2030 నాటికి 5 లక్షల మెగావాట్లకు చేర్చాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. దీన్ని తెలంగాణలో 2030 నాటికి 20 వేల మెగావాట్లకు చేరుస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కేంద్రానికి రాతపూర్వకంగా తెలిపింది.

**ఈ నెలలోనే కొత్త రికార్డు?**

దేశవ్యాప్తంగా రోజువారీ విద్యుత్ గరిష్ఠ డిమాండు 2024 మే 30న 2.50 లక్షల మెగావాట్లుగా నమోదైంది. ప్రస్తుత మే నెలలోనే ఈ రికార్డు చెరిగిపోయి 2.55 లక్షలకు చేరవచ్చని ప్రాథమిక అంచనా. సాధారణంగా ఉత్తరాది రాష్ట్రాల్లో మేలో డిమాండు అధికంగా ఉంటుంది. తెలంగాణలో మార్చిలో ఉన్నంత డిమాండు మేలో ఉండదు. ఇక్కడ వేసవిలో పంటల సాగు లేకపోవడమే ఇందుకు కారణం.

# దిగుమతులు బంద్



న్యూఢిల్లీ/శ్రీనగర్

పహల్గాం దుస్సాహసానికి ము ష్కరులను ప్రేరేపించిన దాయాదికి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. పాకిస్తాన్ నుంచి దిగుమతులను పూర్తిగా నిషేధిస్తూ భారత్ శనివారం నిర్ణయం తీసుకుంది. అన్ని రకాల ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులకూ ఇది వర్తిస్తుంది. ఈ మేరకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ నోటిఫికేషన్ విడుదల చేసింది. పాక్‌లో ఉత్పత్తయ్యే, ఆ దేశం గుండా ఎగుమతయ్యే అన్ని రకాల వస్తువులు, ఉత్పత్తుల ప్రత్య క్ష, పరోక్ష దిగుమతులను పూర్తిగా నిషేధిస్తున్నట్టు పేర్కొంది. జాతీయ భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్రం వెల్లడించింది. అంతేగాక పాక్ నౌకలకు భారత్‌లోకి అనుమతి నిషేధించింది. ఆ దేశానికి సముద్ర రవాణా మార్గాలను పూర్తిగా మూసేసింది. దీని ప్రభావం కూడా పాక్‌పై తీవ్రంగా ఉండనుంది. ఇక పాక్‌కు అన్నిరకాల పార్సిల్, పోస్టల్ సేవలను కూడా సంపూర్ణంగా నిలిపేశారు. ఈ నిర్ణయాలన్నీ తక్షణం అమల్లోకి వచ్చినట్టు కేంద్రం ప్రకటించింది. పాక్‌కు మన గగనతలాన్ని ఇ ప్పటికే మూసేయడం తెలిసిందే. అంతేగాక సింధూ జల ఒప్పందం నిలిపివేత, పాక్ పౌరులకు వీసాల రద్దు వంటి పలు కఠిన చర్యలు కూడా కేంద్రం ఇప్పటికే తీసుకుంది. దివాలా ముంగిట ఉన్న పాక్‌కు ఆర్థికంగా ప్రాణాధారం వంటి 700 కోట్ల ఐఎంఎఫ్ రుణాన్ని అడ్డుకునే ప్రయత్నాలకు కూడా పదును పెట్టింది. ఉగ్రవాదులకు అడ్డాగా మారిన పాక్‌ను గ్రే లిస్టులో చేర్చి రుణాలు, ఆర్థిక సాయాలు పూర్తిగా నిలిపేయాలని అంతర్జాతీయ సంస్థలకు శుక్రవారం విజ్ఞప్తి చేయడం తెలిసిందే. తద్వారా దాయాది ఆర్థిక మూలాలపై దెబ్బ కొట్టేలా కేంద్రం వ్యూహరచన చేస్తోంది. దీనిపై పాక్ శనివారం గగ్గోలు పెట్టింది. రాజకీయ దురుద్దేశాలతోనే ఐఎంఎఫ్ రుణానికి భారత్ మోకాలడ్డుతోందంటూ ఆక్రోశించింది.

**దిగుమతులు అంతంతే**

పాక్ నుంచి దిగుమతుల నిషేధం ప్రభావం మనపై ఏమీ ఉండదు. పుల్వామా దాడుల నేపథ్యంలో 2019 నుంచే ఆ దేశంతో వాణిజ్య కార్యకలాపాలను భారత్ దాదాపుగా తగ్గించుకుంది. గతేడాది దాయాది నుంచి మనం దిగుమతి చేసుకున్న వస్తువుల విలువ కేవలం 4.2 లక్షల డాలర్లు! ప్రధానంగా సేంద్రియ లవణంతో పాటు ఫార్మా ఉత్పత్తులు, పళ్ల వంటివి వీటిలో ఉన్నాయి. అదే సమయంలో పాక్‌కు మన ఎగుమతుల విలువ ఏకంగా 44.8 కోట్ల డాలర్లుగా ఉంది. పాక్ ఉత్పత్తులపై భారత్ ఇప్పటికే 200 శాతం విధిస్తోంది. పహల్గాం దాడి నేపథ్యంలో పాక్‌కు అన్ని ఎగుమతులనూ భారత్ ఇప్పటికే నిలిపేయడం తెలిసిందే.

**తొమ్మిదో రోజూ కాల్పులు**

సరిహద్దుల వెంబడి పాక్ దుశ్చర్యలు వరుసగా తొమ్మిదో రోజూ కొనసాగాయి. నియంత్రణ రేఖ వెంబడి పాక్ సైన్యం శనివారం కూడా కాల్పులకు తెగబడింది. వాటికి దీటుగా బదులిచ్చినట్టు సైన్యం ప్రకటించింది. పహల్గాంలో 26 మంది పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదుల కోసం వేట సాగుతోంది. కశ్మీర్‌ను భద్రతా దళాలు జల్లెడ పడుతున్నాయి. శనివారం శ్రీనగర్‌లో ఐదుచోట్ల ముమ్మర తనిఖీలు కొనసాగాయి.

**రెచ్చగొట్టేలా పాక్ క్షిపణి పరీక్షలు**

పహల్గాం ఉగ్ర దాడితో అసలే దెబ్బ తిన్న పులిలా ఉన్న భారత్‌ను మరింత రెచ్చగొట్టేలా పాక్ వ్యవహరిస్తోంది. ఉద్రిక్తతలు తారస్థాయికి చేరిన వేళ క్షిపణి పరీక్షలకు దిగింది. 450 కి.మీ. రేంజ్‌తో కూడిన అబ్దాలీ సర్ఫేస్ టు సర్ఫేస్ బాలిస్టిక్ క్షిపణి వ్యవస్థను పరీక్షించినట్టు పాక్ సైన్యం శనివారం ప్రకటించుకుంది. పైగా, ఇది 'సింధూ విన్యాసా'ల్లో భాగమంటూ గొప్పలకు పోయింది. ఇది అద్భుతమంటూ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ, ప్రధాని షహబాజ్ షరీఫ్ సైన్యాన్ని అభినందనలతో ముంచెత్తారు. ఈ ఉదంతంపై భారత్ మండిపడింది. దీన్ని కచ్చితంగా రెచ్చగొట్టే చర్యగానే పరిగణిస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి.

**'సింధూ' నిర్మాణాలను పేల్చేస్తాం**

**పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ప్రేలాపనలు**

ఇస్లామాబాద్: సింధూ నదీ వ్యవస్థపై భారత్ ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా పేల్చేస్తామంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ప్రేలాపనలకు దిగారు. వాటిని తమపై దురాక్రమణ చర్యగానే పరిగణిస్తామన్నారు. "నదీ జలాలను ఆపేస్తే మేం ఆకలిదప్పులతో అలమటిస్తాం. అందుకే అలాంటి పరిస్థితి రానివ్వబోం"అని చెప్పుకొచ్చారు. సింధూ ఒప్పందం నిలిపివేతపై అంతర్జాతీయ వేదికలను ఆశ్రయిస్తున్నట్టు చెప్పారు.

# ఉగ్రవాదంపై నిర్ణయాత్మక చర్యలు

న్యూఢిల్లీ

భారత్, ఆఫ్రికన్ యూనియన్ ప్రగతిశీల భాగస్వామ్యపక్షాలు అని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. గ్లోబల్ సౌత్‌కు ఇరుపక్షాలు మూలస్తంభాలని చెప్పారు. ఆయన శనివారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో సమావేశమయ్యారు. పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సంప్రదాయ వైద్యం, వ్యవసాయం, సాంస్కృతిక సహకారం వంటి రంగాల్లో భారత్%-%అంగోలా మధ్య అవగాహనా ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. అనంతరం ఇరువురు నేతలు ఉమ్మడిగా మీడియాతో మాట్లాడారు. ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తే లేదని ప్రధాని మోదీ మరోసారి తేల్చిచెప్పారు. పహల్గాంలో పర్యాటకులను పొట్టనపెట్టుకున్న ముష్కరులను, వారి మద్దతుదారులను శిక్షించడం తథ్యమని స్పష్టంచేశారు. ఉగ్రవాదులపై దృఢమైన, నిర్ణయాత్మక చర్యలు చేపట్టేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలు, అంతరిక్ష సాంకేతికత వంటి అంశాల్లో ఇండియా శక్తిసామర్థ్యాలను అంగోలాతో పంచుకుంటామని చెప్పారు. ఆరోగ్య సంరక్షణ, వజ్రాల ప్రాసెసింగ్, ఎరువులు, ఖనిజాల విషయంలో అంగోలాతో సంబంధాలు మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అంతకుముందు అంగోలా అధ్యక్షుడు లోరెన్సోకు రాష్ట్రపతి భవన్ వద్ద రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ సాదర స్వాగతం పలికారు. అనంతరం రాజ్‌ఘాట్ వద్ద మహాత్మా గాంధీకి లారెన్సో ఘనంగా నివాళులర్పించారు. భారత్%-%అంగోలా మధ్య దౌత్య



సంబంధాలు 1985లో ప్రారంభమయ్యాయి. ఆఫ్రియన్ యూనియన్‌కు ఈ ఏడాది అంగోలా దేశమే నేతృత్వం వహిస్తోంది. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం లోరె న్సో గురువారం భారత్‌కు చేరుకున్నారు.

**అంగోలా సైనిక దళాల ఆధునీకరణకు రూ.1,691 కోట్ల రుణం**

అంగోలా సైనిక దళాల ఆధునీకరణకు తమ వంతు సహకారం కచ్చితంగా అందిస్తామని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. ఇందుకోసం 200 మిలియన్ డాలర్లు(రూ.1,691 కోట్లు) రుణంగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అధ్యక్షుడు లోరెన్సో పర్యటన భారత్–అంగోలా మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త దిశను నిర్దేశిస్తుందని, భారత్–ఆఫ్రికా నడుమ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.




## వ్యాక్సిన్ తీసుకున్నా..
## ఏడేళ్ల చిన్నారికి రేబిస్ వ్యాధి

తిరువనంతపురం: కేరళలో ఏడేళ్ల బాలికకు రేబిస్ వ్యాధి సోకింది. ఆ అమ్మాయిని తిరువనంతపురంలోని శ్రీ అవిత్తమ్ తిరునల్ ఆస్పత్రిలోచేర్పించారు. వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత కూడా ఆమెకు రేబిస్ సోకినట్లు గుర్తించారు. వ్యాక్సిన్ చివరి డోసు తీసుకోవడానికి ముందు వ్యాధి నిర్ధారణ జరిగింది. నెల రోజుల క్రితం ఆ అమ్మాయిని ఇంటి ముందు ఓ కుక్క కరిచింది. ఆ సమయంలో ఆమె పేరెంట్స్ వెంటనే హెల్త్ సెంటర్‌కు తీసుకెళ్లారు. ఆ తర్వాత తాలూక ఆస్పత్రికి తీసుకుపో యారు. గాయాలన్నీశుభ్రం చేసి ఆ పాపకువ్యాక్సిన్ ఇచ్చారు. జ్వరం వస్తున్నట్లు ఆ అమ్మాయి ఓ వారం క్రితం ఫిర్యాదు చేసింది. అవిత్తమ్ తిరునల్ ఆస్పత్రికి ఆ చిన్నారిని తరలించారు. కొన్ని రోజుల క్రితం ఆరేళ్ల చిన్నారి కూడా రేబిస్ వ్యాధితో మలప్పురంలో చనిపోయింది. కుక్కలు దాడి చేసినప్పుడు ఒకవేళ వాటి దంతాలు రక్తనాళాలకు దిగితే అప్పుడు రేబిస్ ఇన్‌ఫెక్షన్ తీవ్రంగా ఉంటుందని అవిత్తమ్ తిరునల్ ఆస్పత్రి డాక్టర్ బిందు తెలిపారు.

## పహల్గాం ఉగ్రదాడి.. చెన్నై నుంచి కొలంబో వెళ్లిన విమానంలో అనుమానితులు?




కొలంబో: పహల్గాంలో కాల్పులు జరిపిన ఉగ్రవాదులు కొలంబో చేరుకున్నట్లు అనుమానాలు కలుగుతున్నాయి. కొలంబో ఎయిర్‌పోర్టులో భారీ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిం చారు. చెన్నై నుంచి కొలంబో వెళ్లిన విమానంలో ఎయిర్ పోర్ట్ సిబ్బంది, స్థానిక పోలీసులు తనిఖీలు చేపట్టారు. భారత్ నిఘా వర్గాల సమాచారంతో సోదాలు చేపట్టారు. శ్రీలంక ఎయిర్‌లైన్స్ చెందిన యూఎల్ 122 విమానంలో చేపట్టిన విస్తృత తనిఖీల్లో ఆరుగురు అనుమానితులను పోలీసులు అదుపులో తీసుకున్నారు. పహల్గాం దాడితో సంబంధాలు న్నట్లు అనుమానం వ్యక్తమవుతున్నాయి. కాగా, పహల్గాం ఉగ్రదాడిపై ఎన్ఐఏ (జాతీయ దర్యాప్తు సంస్థ) తన దర్యాప్తును ముమ్మరం చేసింది. ఇప్పటివరకు 3వేల మందికి పైగా ఎన్ఐఏ విచారించింది. ఇప్పటికే 90 మంది ఓవర్ గ్రౌండ్ వర్కర్లపై కేసులు నమోదుచేసింది. 100కుపైగా ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. రేపు(ఆదివారం) కేంద్ర హోంశాఖకు నివేదిక ఇవ్వనుంది. ఈ కేసులో భాగంగా 2023లో రాజౌరీలో జరిగిన ఉగ్రదాడి కేసులో అరెస్టయిన ఇద్దరు వ్యక్తుల్ని ప్రశ్నించింది. ప్రస్తుతం జమ్ములోని కోట్ భల్వాల్ జైల్లో ఉన్న లష్కరే తోయిబా ఓవర్ గ్రౌండ్ వర్కర్స్ నిస్సార్ అహ్మద్, ముస్తాక్ హుస్సేన్‌ను విచారించింది. పహల్గాం ఉగ్రదాడిలో వీరికి సంబంధాలు ఉన్నాయా? అనే అనుమానంతోనే వారిని ఎన్ఐఏ అధికారులు విచారించినట్లు సమాచారం. పహల్గాం దాడి ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తులోపలు సంచలన విషయాలు వెలుగులో వస్తున్నాయి. ఈ దాడి వెనుక పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత ఉగ్రసంస్థ లష్కరే తోయిబా, పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐ హస్తం ఉన్నట్లు ప్రాథమిక నివేదికలో పేర్కొంది. లష్కరే తోయిబా ఉగ్రవాదులే ఈ దాడికి పాల్పడినట్లు తేల్చింది. ఈ దాడికి పాకిస్థాన్‌లోని లష్కరే ప్రధాన కార్యాలయంలోనే ప్లాన్ చేసినట్లు ఎన్ఐఏ వెల్లడించింది.

## నేడు నీట్ యూజీ..

హైదరాబాద్/న్యూఢిల్లీ

ఎంబీబీఎస్, బీడీఎస్ సహా వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే నీట్–యూజీ పరీక్ష ఆదివారం జరగనున్నది. దేశ వ్యాప్తంగా నిర్వహించే ఈ పరీక్ష సందర్భంగా సెంటర్ల గేట్లను 30 నిమిషాల ముందే క్లోజ్ చేస్తారు. తెలంగాణలో 190 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, 72,507 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. కాపీయింగ్‌ను అరికట్టేందుకు అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) బేస్డ్ రియల్ టైమ్ అనలెటికల్ టూల్స్, టెక్నాలజీని వాడుతున్నట్టు ఎన్టీఏ తెలిపింది. తప్పుగా సమాధానం రాస్తే ఒక్కో ప్రశ్నకు ఒక్కో మైనస్‌మార్కు కోల్పోవాల్సి ఉంటుంది.

**పరీక్షా కేంద్రాలలో మాక్ డ్రిల్స్**

నీట్ పరీక్ష సజావుగా నిర్వహించేందుకు శనివారం అన్ని పరీక్షా కేంద్రాలలో మాక్ డ్రిల్స్ నిర్వహించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. దేశవ్యాప్తంగా 500 నగరాల్లో ఏర్పాటు చేసిన5,453 పరీక్షా కేంద్రాలలో ఆదివారం నీట్–యూజీ పరీక్ష జరగనున్నది. ఈ ఏడాది 22.7 లక్షల మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

**14 మంది విద్యార్థుల అడ్మిషన్లు రద్దు**

నీట్–యూజీ 2024 పరీక్షలో అక్రమాలకు పాల్పడినట్లు రుజువు కావడంతో 26 మంది విద్యార్థుల ఎంబీబీఎస్ విద్యార్థులను తక్షణమే సస్పెండ్ చేసినట్లు జాతీయ వైద్య మండలి(ఎన్ఎంసీ) శనివారం ప్రకటించింది. మరో 14 మంది విద్యార్థుల అడ్మిషన్లు రద్దు చేసినట్లు ఎన్ఎంసీ ప్రకటించింది.

## ఉగ్రవాదుల పాపాలు పండాయి

శ్రీనగర్

ఉగ్రవాదుల పాపాలు పండాయని, దేశంలో ఉగ్రవాదాన్ని తక్షణమే పెకిలించివేయాలని జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అగ్రనేత ఫరూఖ్ అబ్దుల్లా తేల్చిచెప్పారు. ఉగ్రవాదం ఆనవాళ్లు సైతం ఉండడానికి వీల్లేదని అన్నారు. ఉగ్ర విష భుజంగాలను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌పై మన ప్రభుత్వం చేపట్టే ప్రతీకార చర్యలకు తమ మద్దతు ఉంటుందని చెప్పారు. ఆయన శనివారం పహల్గాంలో పర్యటించారు. గత నెల 22న పర్యాటకులపై దాడి జరిగిన తర్వాత ఆయన ఇక్కడికి రావడం ఇదే తొలిసారి. ఈ దాడికి పాల్పడిన ముష్కరులను, వారిని వెనుక ఉండి నడిపించిన కుట్రదారులకు నరకమే గతి అని స్పష్టంచేశారు. పహల్గాంలో పర్యాటకులను రక్షించే క్రమంలో ఉగ్రవాదులతో తలపడి ప్రాణాలు కోల్పోయిన అదిల్ షా కుటుంబాన్ని ఫరూఖ్ అబ్దుల్లా పరామర్శించారు. ముష్కరులు సాగించిన మారణకాండను తీవ్రంగా ఖండించారు. వారిపై నిప్పులు చెరిగారు. "ఇక్కడ 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆరు రోజుల క్రితమే వివాహం జరిగిన ఓ నవ వధువు తన భర్తను పోగొట్టుకుంది. రక్తపు మడుగులో పడి ఉన్న తండ్రిని చూసి ఓ బిడ్డ బిగ్గరగా రోదించాడు. మారణకాండ చూసిన తర్వాత మాకు భోజనం సహించలేదు. మానవత్వాన్ని పొట్టనపెట్టుకున్న ఆ భూతాలు ఇప్పటికీ ప్రాణాలతో సంచరిస్తున్నాయి. వారు తమను తాము ముస్లింలం అని చెప్పుకుంటున్నారు. కానీ, వారు ముమ్మాటికీ ముస్లింలు కాదు. బాధితుల త్యాగాలు వృథా కావడానికి వీల్లేదు. ఉగ్రవాదుల పాపాల పుట్ట నిండిపోయింది. వారిపై తగిన ప్రతీకారం తీర్చుకోవాల్సిందే. జమ్మూకశ్మీర్‌లో 35 ఏళ్లుగా ఉగ్రవాదులు దాడులకు పాల్పడుతున్నారు. కానీ, వారు ఎప్పటికీ విజయం సాధించలేరు" అని ఫరూఖ్ అబ్దుల్లా తేల్చిచెప్పారు. మానవత్వాన్ని హత్య చేసిన వారు నరకానికి తప్ప స్వర్గానికి వెళ్లలేరని పేర్కొన్నారు. ఉగ్రవాదం ఆగిపోతేనే జమ్మూకశ్మీర్ అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. పహల్గాం తరహా దాడులను తీవ్రంగా వ్యతిరేకించాలని స్థానికులకు పిలుపునిచ్చారు.

**భయపడితే మరణించినట్లే...**

పహల్గాంలో పలువురు పర్యాటకులతో ఫరూఖ్ అబ్దుల్లా మాట్లాడారు. వారితో సెల్ఫీలు దిగారు. ఉగ్రదాడుల పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నిర్భయంగా ఉండాలని సూచించారు. జమ్మూకశ్మీర్‌ను మధ్యలోనే వదిలివెళ్లొద్దని కోరారు. పర్యటన పూర్తి చేసుకోవాలని చెప్పారు. ఇక్కడికి మరెంతో మంది పర్యాటకులు రావాలని ఆకాంక్షించారు. ఎవరూ భయపడొద్దని అన్నారు. భయం అనేది చావుతో సమానమని వ్యాఖ్యానించారు. భయపడితే మరణించినట్లేనని పేర్కొన్నారు.

## బీ కేర్‌ఫుల్..



దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పిడుగులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరిగా అవసరమైన ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించింది. రాజస్థాన్, మధ్యప్రదేశ్ విదర్భ, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, ఒడిశా, బీహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు రాజస్థాన్ మొదలు పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, ఒడిశా, బీహార్ మీదుగా గంగాపరివాహక పశ్చిమబెంగాల్ వరకు పిడుగుల వాన పడే ప్రమాదం ఉందని ఐఎండీ పేర్కొంది. పైన పేర్కొన్న అన్ని ప్రాంతాల్లో వడగండ్ల వాన కూడా పడే అవకాశం ఉందని తెలిపింది. అదేవిధంగా అసోం, కర్ణాటక, ఉత్తరాఖండ్‌లోని వేర్వేరు ప్రాంతాల్లో జల్లులు కురుస్తాయని వెల్లడించింది. ఆయా ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని తెలిపింది.

## ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు..
## కర్రీ, సాంబార్ సరిగా చేయలేదని..

తినే తిండికోసం ఓ వ్యక్తి ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను చంపేశాడు. అది కూడా కర్రీ, సాంబార్ సరిగా లేదని ఆమెను పొట్టన పెట్టుకున్నాడు. ఈ సంఘటన కర్ణాటకలోని బాగల్కోట్ జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిసిన వివరాల మేరకు.. కర్ణాటక, బాగల్కోట్ జిల్లా, ముగలఖోడకు చెందిన బీరప్ప పూజారీ కొన్నేళ్ళ క్రితం బెల్గాం జిల్లా, వాడగోల గ్రామంలోని బంధువుల ఇంట్లో ఉండి చదువుకుంటూ ఉండేవాడు. అక్కడ అతడికి శక్తిత అనే యువతితో పరిచయం అయింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. వీరి ప్రేమ సంగతి ఇంట్లో వాళ్లకు తెలిసింది. ఒకే కులానికి చెందిన వారు కావటంతో వీరి పెళ్లికి ఇరు కుటుంబాల వారు ఒప్పుకున్నారు. గత సంవత్సరం వీరి పెళ్లి ఘనంగా జరిగింది. అప్పటినుంచి వీరిద్దరూ ముగలఖోదలోనే ఉంటున్నారు. పెళ్లయిన కొన్ని నెలల పాటు ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. తర్వాతి నుంచి ఇద్దరి మధ్యా చిన్న చిన్న గొడవలు అవుతూ ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 29వ తేదీన కర్రీ, సాంబార్ విషయంలో భార్యా భర్తల మధ్య గొడవ మొదలైంది. కర్రీ, సాంబార్ సరిగా లేదని బీరప్ప భార్యను తిట్టాడు. దీంతో గొడవ మొదలైంది. ఆ గొడవ కొద్ది సేపటికే తారాస్థాయికి చేరింది. భార్య మాటకు మాట సమాధానం చెప్పటంతో బీరప్ప తట్టుకోలేకపోయాడు. ఆమెను కిందపడేసి గుండెలపై కూర్చొన్నాడు. తర్వాత గొంతు నులిమి చంపేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శక్తిత మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. మర్డర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. అతడ్ని విచారిస్తున్నారు. అయితే, కర్రీ, సాంబార్ కోసం ఈ హత్య జరగలేదని పోలీసులు భావిస్తున్నారు. బీరప్పకు వేరే మహిళలతో సంబంధం ఉన్నట్లు సమాచారం అందింది. ఈ కారణంతో ఇద్దరికీ గొడవ అయినట్లు తెలుస్తోంది. అన్ని కోణాల్లోంచి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మానవ హక్కులకు ట్రంప్ విఘాతం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేపట్టిన సుంకాల ఆంక్షలు ఒక వంక అంతర్జాతీయంగా అస్థిరమైన ఆర్థిక వ్యవస్థకు దారితీస్తుండగా, మరోవంక ఆయన సాగిస్తున్న హక్కుల వ్యతిరేక ప్రచారం మానవ హక్కులు తుడిచిపెట్టుకు పోయేందుకు దారితీస్తున్నట్లు, బిలియన్ల మంది ప్రజలను ప్రమాదంలోకి నెట్టివేస్తున్నట్లు మానవ హక్కుల సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ 'ట్రంప్ ప్రభావం' 2024 అంతటా ఇతర ప్రపంచ నాయకులు చేసిన నష్టాన్ని మరింత పెంచిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తన వార్షిక నివేదిక 'ది స్టేట్ ఆఫ్ ది వరల్డ్ హ్యూమన్ రైట్స్'ను విడుదల చేస్తూ హెచ్చరించింది. అందరికీ సార్వత్రిక మానవ హక్కులను నిర్మించడానికి దశాబ్దాలుగా చేస్తున్న కృషిని హరించే విధంగా నిరంకుశ పద్ధతులు, కార్పొరేట్ దురాశల కలయికతో కూడిన క్రూరమైన కొత్త యుగంలోకి మానవాళి మునిగిపోవడాన్ని వేగవంతం చేసిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ 150 దేశాలలో పరిస్థితిని అంచనా వేసింది. 'తన రెండవ పదవీకాలంలో వందరోజులు గడిచిన తర్వాత, అధ్యక్షుడు ట్రంప్ సార్వత్రిక మానవ హక్కుల పట్ల పూర్తి ధిక్కారాన్ని మాత్రమే ప్రదర్శించారు. మన ప్రపంచాన్ని సురక్షితమైన, న్యాయమైన ప్రపంచంగా మార్చడానికి రూపొందించిన కీలకమైన అమెరికా, అంతర్జాతీయ సంస్థలు, చొరవలను ఆయన ప్రభుత్వం వేగంగా, ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుంది. బహుపాక్షికత, జాతి, లింగ న్యాయం, ప్రపంచ ఆరోగ్యం, ప్రాణాలను కాపాడే వాతావరణ చర్య అనే భావనలపై ఆయన చేసిన పూర్తి దాడి ఆ సూత్రాలు, సంస్థలు ఇప్పటికే ఎదుర్కొన్న గణనీయమైన నష్టాన్ని మరింత తీవ్రతరం చేస్తోంది' అని ఆమ్నెస్టీ సెక్రటరీ జనరల్ ఆగ్నెస్ కల్లామర్డ్ తెలిపారు. 2024లో ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ డాక్యుమెంట్ చేసిన భావప్రకటనా స్వేచ్ఛ, సంఘం- శాంతియుత సమావేశాలను లక్ష్యంగా చేసుకుని నిరంకుశ చట్టాలు, విధానాలు, ఆచరణల విస్తరణ మానవ హక్కులపై ప్రపంచ వ్యాప్తంగా వ్యతిరేకతకు కేంద్రంగా ఉంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు జవాబుదారీతనం నుండి తప్పించుకోవడానికి, తమ అధికారాన్ని పెంచుకోవడానికి, మీడియా సంస్థలను నిషేధించడం ద్వారా, ఎన్‌జిఒలు, రాజకీయ పార్టీలను రద్దు చేయడం లేదా సస్పెండ్ చేయడం ద్వారా, 'ఉగ్రవాదం' అనే నిరాధారమైన ఆరోపణలపై విమర్శకులను జైలులో పెట్టడం ద్వారా, మానవ హక్కుల పరిరక్షకులు, వాతావరణ కార్యకర్తలు, గాజా సంఘీభావ నిరసనకారులు, ఇతర అసమ్మతివాదులను నేరస్థులుగా చేయడం ద్వారా భయాన్ని కలిగించడానికి ప్రయత్నిస్తున్నాయి. అనేక దేశాలలో భద్రతా దళాలు పౌర అవిధేయతను అణిచివేసేందుకు సామూహిక ఏకపక్ష అరెస్టులు, బలవంతపు అదృశ్యాలు, తరచుగా ప్రాణాంతకమైన బలప్రయోగాన్ని ఉపయోగిస్తున్నాయి. బంగ్లాదేశ్ అధికారులు విద్యార్థుల నిరసనలపై 'కనిపించినప్పుడు కాల్పులు' ఆదేశాలు జారీ చేయడంతో దాదాపు 1,000 మంది మరణించారు. మొజాంబిక్‌లో భద్రతా దళాలు వివాదాస్పద ఎన్నికల తర్వాత సంవత్సరాలలో నిరసనలపై అత్యంత దారుణమైన అణచివేతను ప్రారంభించడంతో కనీసం 277 మంది మరణించారు. టర్కి నిరసనలపై పూర్తి నిషేధాలు విధించింది. శాంతియుత ప్రదర్శనకారులపై చట్టవిరుద్ధమైన, విచక్షణారహితమైన బలప్రయోగం కొనసాగిస్తోంది. అయితే, అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ కొన్ని మానవ హక్కులను నిలిపివేసి, యుద్ధ చట్టాన్ని ప్రకటించినప్పుడు దక్షిణ కొరియాలో ప్రజాశక్తి ప్రబలంగా ఎదురు తిరిగి ఆయనను పదవి నుండి తొలగించారు. భారీ ప్రజా నిరసనల తర్వాత ఆ చర్యలను రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఘర్షణలు పెరిగేకొద్దీ ప్రభుత్వ దళాలు, సాయుధ సమూహాలు ధైర్యంగా



యుద్ధ నేరాలకు పాల్పడుతున్నాయి. అంతర్జాతీయ మానవతా చట్టం, ఇతర తీవ్రమైన ఉల్లంఘనలకు పాల్పడుతూ ఉండడంతో లక్షలాది మంది ప్రజల జీవితాలను ఛిద్రం చేస్తున్నాయి. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ గాజాలో పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ చేసిన మారణహోమాన్ని ఒక మైలురాయి నివేదికలో నమోదు చేసింది. వెస్ట్‌బ్యాంక్‌లో దాని వర్ణవివక్ష, చట్టవిరుద్ధమైన ఆక్రమణ వ్యవస్థ మరింత హింసాత్మకంగా మారింది. రష్యా 2024లో అంతకు ముందు సంవత్సరం కంటే ఎక్కువ మంది ఉక్రేనియన్ పౌరులను చంపింది. పౌర మౌలిక సదుపాయా లను లక్ష్యంగా చేసుకోవడం కొనసాగించింది. నిర్బంధించిన వారిని హింసకు, బలవంతపు అదృశ్యానికి గురిచేసింది. సూడాన్ ప్రభుత్వ రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మహిళలు, బాలికలపై విస్తృతమైన లైంగిక హింసను ప్రయోగించాయి. ఇవి యుద్ధ నేరాలు, మానవాళికి వ్యతిరేకంగా జరిగే నేరాలకు సమానం. సూడాన్‌లో రెండు సంవత్సరాల అంతర్యుద్ధం కారణంగా మరెక్కడా లేని విధంగా అంతర్గతం గా స్థానభ్రంశం చెందిన వారి సంఖ్య 11 మిలియన్లకు పెరిగింది. అయినప్పటికీ, ఆ వివాదం దాదాపు మొత్తం ప్రపంచ ఉదాసీనతకు దారితీసింది. రోహింగ్యాలు మయన్మార్‌లో జాత్యహంకార దాడులను ఎదుర్కొంటూనే ఉన్నారు. దీనివల్ల చాలా మంది రాఖైన్ రాష్ట్రంలోని తమ ఇళ్లనుండి పారిపోయారు. ట్రంప్ పరిపాలన భారీ విదేశీ సహాయ కోతలు విధించడం పరిస్థితిని మరింత తీవ్రతరం చేసింది. పొరుగున ఉన్న థాయిలాండ్‌లోని శరణార్థి శిబిరాల్లోని ఆసుపత్రులను మూసివేయడం, పారిపోతున్న మానవ హక్కుల పరిరక్షకులను బహిష్కరణకు గురిచేయడం, సంఘర్షణ నుండి బయటపడటానికి ప్రజలకు సహాయపడే కార్యక్రమాలను ప్రమాదంలో పడేసేలా చేసింది. పారిస్ ఒప్పందాన్ని విరమించుకోవాలన్న అధ్యక్షుడు ట్రంప్ నిర్లక్ష్య నిర్ణయం, ఆయన 'డ్రిల్, బేబీ డ్రిల్' అనే పల్లవి ఈ వైఫల్యాలను మరింత పెంచాయి. 2024 రికార్డు స్థాయిలో అత్యంత వేడిగా ఉన్న సంవత్సరం. పారిశ్రామిక పూర్వ స్థాయిల కంటే 1.5 ఒసి దాటిన మొదటి సంవత్సరం. దక్షిణాసియా, యూరప్‌ను సర్వనాశనం చేసిన వరదలు, దక్షిణాఫ్రికాను ధ్వంసం చేసిన కరువులు, అమెజాన్ వర్షారణ్యాలను ధ్వంసం చేసిన మంటలు, అమెరికాలో విధ్వంసం సృష్టించిన తుఫానులు ప్రస్తుత స్థాయిలలో కూడా ప్రపంచ తాపన అపారమైన మానవ నష్టాన్ని బయటపెట్టాయి. ఈ శతాబ్దంలో 3ఒసి పెరుగుదల అంచనా వేయడంతో ఇటీవలి కాలిఫోర్నియా కార్చిచ్చులు ఇంటికి దారితీసినట్లుగా, పెరుగుతున్న తీవ్రమైన అసహజ విపత్తుల నుండి తాము రోగనిరోధక శక్తిని కలిగిలేమని ధనిక దేశాలు తెలుసుకోవాలి. ప్రభుత్వాలు కొత్త టెక్నాలజీలను తగినంతగా నియంత్రించడంలో విఫలమవడం, నిఘా సాధనాలను దుర్వినియోగం చేయడం, కృత్రిమ మేధస్సును ఉపయోగించడం ద్వారా వివక్ష, అసమానతలను పెంచడం ద్వారా ప్రస్తుత, భవిష్యత్తు తరాలకు మరింత హాని కలిగిస్తున్నాయి. టెక్ సంస్థలు చాలా కాలంగా వివక్ష, నిరంకుశ పద్ధతులను సులభతరం చేశాయి. పైగా, అధ్యక్షుడు ట్రంప్ ఈ ధోరణిని మరింత తీవ్రతరం చేశారు. సోషల్ మీడియా కంపెనీలు రక్షణలను వెనక్కి తీసుకోవాలని ప్రోత్సహించారు. మెటా మూడవ పార్టీ వాస్తవ తనిఖీని తొలగించడం సహా ద్వేషపూరిత, హింసాత్మక కంటెంట్ వ్యాప్తిని అనుమతించే వ్యాపార నమూనాను రెట్టింపు చేశారు. ట్రంప్ పరిపాలన, టెక్ బిలియనీర్ల మధ్య సమన్వయం ప్రబలమైన అవినీతి, తప్పుడు సమాచారం, శిక్షార్హత, కార్పొరేట్ అధికారాన్ని స్వాధీనం చేసుకునే యుగానికి తలుపులు తెరిచే ప్రమాదం ఉంది. తన ప్రమాణ స్వీకారోత్సవంలో టెక్ బిలియనీర్లను ప్రధాన స్థానంలో కూర్చోబెట్టడం నుండి ప్రపంచంలోని అత్యంత ధనవంతుడికి ప్రభుత్వ యంత్రాంగానికి అపూర్వమైన ప్రాప్యతను ఇవ్వడం వరకు, అధ్యక్షుడు ట్రంప్ తన స్వార్థపరులైన, కార్పొరేట్ మిత్రులను మానవ హక్కులు లేదా చట్టపాలన పట్ల కనీస గౌరవం లేకుండా ఉన్మాదంగా ప్రవహించేలా చేస్తారని తెలుస్తోంది అని ఆగ్నెస్ కల్లామర్డ్ పేర్కొన్నారు. ఈ సంవత్సరం ట్రంప్ పరిపాలన ఐసిసి ప్రాసిక్యూటర్‌పై విధించిన సిగ్గులేని ఆంక్షలతో శక్తివంతమైన దేశాల నుండి పెరుగుతున్న వ్యతిరేకత ఉన్నప్పటికీ, అంతర్జాతీయ న్యాయం, బహుపాక్షిక సంస్థలు అత్యున్నత స్థాయిలో జవాబుదారీతనం కోసం ఒత్తిడి చేస్తూనే ఉండటం హర్షింపదగిన పరిణామం. గ్లోబల్ సౌత్ ప్రభుత్వాలు అనేక ముఖ్యమైన కార్యక్రమాలకు నాయకత్వం వహించాయి. ఇజ్రాయెల్, గాజా, లిబియా, మయన్మార్, రష్యాలోని సీనియర్ ప్రభుత్వ అధికారులు, సాయుధ సమూహాల నాయకులపై ఐసిసి అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. కాబట్టి మన దారికి ఎవరు అడ్డు వచ్చినా, మనం తమ స్వార్థ ప్రయోజనాలకోసం, విచ్చలవిడిగా ప్రజల మానవ హక్కులను హరించడానికి ప్రయత్నించే పాలనలను ప్రతిఘటించడం కొనసాగించాలి. ఈ గ్రహం మీద ఉన్న ప్రతి ఒక్కరి స్వాభావిక గౌరవం, మానవ హక్కులపై మన ఉమ్మడి నమ్మకంలో మన విస్తారమైన, అస్థిరమైన ఉద్యమం ఎప్పటికీ ఐక్యంగా ఉంటుందని ఆశిద్దాం.

# అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తత ఏదీ?

అగ్ని వలన జరిగే ప్రమాదాలను అగ్ని ప్రమాదాలు అంటారు. ఇవి వేడి ఎక్కువగా ఉండే వేసవి కాలంలో ఎక్కువగా జరుగుతాయి. ఈ ప్రమాదాల వలన ఎంతో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవిస్తుంది. పాదచారులు, గుర్తు తెలియని వ్యక్తులు బీడీలు, సిగరెట్లు తాగి వాటిని ఆర్పకుండా అలాగే పారేస్తుండటంతో అవి అంటుకొని మంటలు పాకి ప్రమాద ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఏటా ఏప్రిల్ మూడవ వారంలో వారం రోజులపాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. జనం రద్దీగా ఉండే ప్రాంతాలు, ఆస్పత్రులు, కంపెనీల్లో అవగాహన కార్యక్రమాలు చేపడతారు. ఆర్టీసీ బస్టాండ్లు, పెట్రోల్ బంకులు, మార్టు, అపార్ట్మెంట్లు, పాఠశాలలు, ఫ్యాక్టరీల, గ్యాస్ సరఫరా కేంద్రాల వద్ద డెమో నిర్వహిస్తారు. అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తారు. అగ్నిమాపక శాఖను కేవలం అగ్నిప్రమాదాలకే పరిమితం కాకుండా ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు, రైలు ప్రమాదాలు, వానలు, వరదలు, భూకంపాలు... ఇతర ప్రాణాపాయ పరిస్థితులు ప్రజలకు ఏర్పడినప్పుడు విపత్తుల శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగుతారు. బాధితులు, ఆర్తులకు అవసరమైన సేవలు అందించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించడానికి ప్రయత్నిస్తారు. 101 నెంబరుకు ఫోన్ చేస్తే శాఖాపరంగా బాధితులకు అవసరమైన సేవలు అందిస్తారు. అగ్ని ప్రమాదం సమయంలో ప్రతి క్షణం విలువైనది. వీలైనంత మేరకు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించ గలిగితే, ఎక్కువ నష్టం కలుగకుండా నివారించ వచ్చు. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చూడవచ్చు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కు ఫోన్ చేసి వివరాలను తెలియచేయాలి. ప్రమాద సంఘటన గురించి వివరించాలి. విద్యుదాఘాతం, ఎండ వేడిమి ప్రమాదాలకు కారణాలవుతున్నా, ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే బీభత్సాలను పక్కన పెడితే మనిషి అజాగ్రత్త వల్ల జరిగే అగ్నిప్రమాదాలే ఎక్కువ జరుగుతున్నాయి. ఎండా కాలంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా పెద్దపెద్ద అగ్నిప్రమాదాలు జరిగే ఆస్కారముంది. ముందు జాగ్రత్తగా కొన్ని నియమాలను పాటిస్తే వాటిని




అరికట్ట వచ్చు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు కంగారు, అయోమయానికి గురికాకుండ ఉండాలి. గందరగోళం తొక్కిసలాటకు దారితీసి, అగ్ని ప్రమాదం కన్నా పెద్ద దుర్ఘటనకు కారణం కావొచ్చు. ఆసుపత్రులు, హోటళ్ళు, షాపింగ్ కాంప్లెక్సుల చుట్టు ఫైర్ ఇంజన్ తిరిగేందుకు వీలుగా అవసరమైన ఖాళీ స్థలం ఉండాలి. భవనాలు చుట్టూ, ముందు భాగంలో గాలి వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. భవనాలు ముందు పెద్ద సైజ్ హోర్డింగ్‌లు ఏర్పాటు చేయకూడదు. అధిక నీటి సామర్థ్యం గల ట్యాంకులను అమర్చుకోవాలి. నీళ్ళు తోడటానికి అనువుగా మోటార్‌ను అమర్చాలి. భవనాలకు ఒకే స్టెయిర్ కేసు కాకుండా అత్యవసర సందర్భాల్లో ఉపయోగించటానికి మరో స్టెయిర్‌కేస్ సమకూర్చు కోవాలి. ఎమర్జెన్సీలో విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్లు అమర్చుకోవాలి. విద్యా సంస్థలు, ఫ్యాక్టరీలు, ఆసుపత్రులు, సినిమా హాళ్లు తదితర వాటిల్లో కచ్చితంగా అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. ఇళ్లల్లో వంట గ్యాస్‌కనెక్షన్లు, వాటి ఫిట్టింగులు సరిగ్గా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలి. స్టౌ మండుతున్న సమయంలో జాగ్రత్త అవసరం. మండుతున్న పొయ్యికి దూరంగా ఉండి వస్తువులను ఉపయో గించాలి. అగ్గిపెట్టెలు, లైటర్లు, కిరోసిన దీపాలను దూరంగా ఉంచాలి. కాగితం వంటి మండే పదార్థం , వస్త్రం, కలప, పెయింట్స్, ఎల్పిజి సిలిండర్లు, ప్లాస్టిక్ సాధారణంగా భవనాలలో నిల్వ చేయ బడతాయి. ఇది ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తుంది. ప్రధానంగా దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చడం వల్ల సామాన్యంగా అగ్ని ప్రమాదాలు జరుగుతాయి. వీటి పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలి. అగ్ని ప్రమాదం సంభించినపుడు ఇంటి తలుపులు మూసి పొరుగు వారిని పిలవాలి. ప్రమాదం జరగగానే అగ్నిమాపక కేంద్రానికి సమాచారమందించాలి. అగ్ని ప్రమాదం జరిగినపుడు కంగారు పడక, జాగ్రత్తగా వ్యవహరించాలి. దుస్తులకు నిప్పంటుకున్నప్పుడు పరుగెత్తడానికి ప్రయత్నించక, నేలమీద పడుకుని దుప్పటి లేదా రగ్గు శరీరం మొత్తం చుట్టుకుని పొర్లటం వల్ల మంటలను అర్పు కోవాలి. ఒళ్లు కాలి గాయమైతే వదులుగా ఉండే దుస్తులను ధరించి వైద్యుడి దగ్గరకెళ్లి చికిత్స చేయించుకోవాలి.

## సంపాదకీయం

# సర్వోత్తమం దానం

భారతీయ సనాతన సంస్కృతి సాంప్రదాయ ధర్మాలలో దానానికి చాలా గొప్పతనం ఉంది. తపస్సు, జపము, ఇతర అనుష్టానాలు చేయడం వల్ల వచ్చే ఫలితం ఒక్క ఈ దానం చేయడం వల్ల వస్తుందని పెద్దల ఉవాచ. అంతటి సత్కర్మల కన్నా దానము యొక్క విశిష్టతను మన శాస్త్రాలలో వర్ణించ బడింది. ఇంకా దానధర్మములే మోక్ష సాధనాలని ఉపనిషత్తులు ఉపదేశిస్తున్నాయి. ఉపనిషత్తుల ప్రకారము, దానము చేయుట వలన మనిషిలో ఉండే లోభత్వమనే దుర్గుణము నశించిపోతుంది. కృతయుగంలో తపస్సు, త్రేతాయుగంలో యజ్ఞం, ద్వాపరయుగంలో దానం, కలియుగంలో ధ్యానం యుగధర్మాలుగా పేర్కొన్నారు. అయితే దానం అన్ని కాలాల్లోనూ ఉత్తమమేననేది స్పష్టం. శిబి, బలి చక్రవతులు ఈ లోకంలో నిత్య స్మరణకు పాత్రులైనారు. కర్ణుడు అధర్మ పక్షపాతిగా ఉన్నా, తన శరీరంలో అంతర్భాంగా ఉన్న సహజ కవచ కుండలాలను ఇస్తే చావు తప్పదని తెలిసి, ఇంద్రుడు కొరిదే తడవుగా అర్పించిన కర్ణుడు దానకర్ణుడుగా ప్రసిద్ధుడైనాడు. శిబి చక్రవర్తి పావురం రూపంలో వచ్చిన వారు మానవమాత్రులు కాదని గ్రహించి, పరీక్షార్తుడు అయి, తన శరీరాన్ని కోసి దానం ఇచ్చిన ఉత్తముడు శిబి చక్రవర్తి. వచ్చింది మహా విష్ణవు అని తెలిసీ మూడడుగుల నేల దానం ఇవ్వడంవల్ల నాశనమవుతావని గురువు శుక్రాచార్యుడు చెప్పినా వినని సత్యసంధుడు బలిచక్రవర్తి దానగుణం సర్వకాలాలకూ ఆదర్శం. భూమికి పర్వతాలు, సముద్రాలు భారం కాదు. దానగుణం లేనివారే భారమవుతున్నారు అని పేర్కొన్నాడు శ్రీనాథుడు. దానమనేవి అవి నిత్యకర్మ కావచ్చు, లేదా నైమిత్తిక దానమో, కామ్యక దానమో, విమల దానమో అయిన కర్మ కార్యాలు కావచ్చు. అంటే ఆకలి గొన్నవారికి ఆహారమును ఇవ్వడాన్ని అన్నదానము అంటారు. అలాకాకుండా ప్రతిరోజూ చేసే అన్నదానాన్ని నిత్యాన్న దానము అంటారు. ఈ నిత్యాన్న దానాన్ని అనేక దేవస్థానాలలోను, ధార్మిక సంస్థలలోనూ చూస్తూనే ఉంటాము. ఇలాంటి అన్నదానాలకు తమ వంతు సహాయాన్ని తప్పకుండా అందించాలి. అలాగే ఇలాంటి అన్నదానాలకు తయారు చేయించే పదార్థాలను తయారు చేయించేవారు, తయారు చేసేవారు కూడా ఆ పదార్థాలను భగవంతుడికి సమర్పించే పవిత్ర నైవేద్యాలు అనే పరమ పవిత్రమైన భక్తి భావనతో అంతే పవిత్రంగా తయారు చేస్తే పుణ్యం లభిస్తుంది. దానం అనే పవిత్ర కార్యాన్ని మొక్కుబడిగా చేయడం కూడా పాపమే. నైమిత్తిక దానమంటే ప్రత్యేక దినాలలో చేసే దానాలు. గ్రహణాలు, సంక్రమణాల వంటి రోజుల్లో చేసేవి. చాలా మంది తమ పుట్టినరోజు నాడో, పెళ్ళిరోజు నాడో, ఇతర ప్రత్యేకమైన దినాలలోనో చేస్తుంటారు. ఉగ్రరథ, భీమరథ శాంతులలో భాగంగా కూడా ఈ దానాలు చేస్తారు. ఎవరైనా మరణిస్తే, వారి కర్మలు అయ్యాక, పదవ రోజున దశ దానాలు చేస్తారు. ఇవన్నీ నైమిత్తికమైన దానాలు అనబడతాయి. కామ్యక దానాలంటే, ఏదైనా తమ కోరిక తీరడం కోసమో, లేక తనవారి, ఊరి వారందరి క్షేమం కోసమో చేసే పూజలు లేదా యజ్ఞ యాగాదులలో భాగముగా చేసే దానాలనే కామ్యక దానాలంటారు. అందులో బంగారము, వెండి గోవులను దానంగా ఇస్తారు. నాలుగోది, యతులు, గురువులకు, సన్యాసులకు ఇచ్చే దానములు విమల దానములు. దాతకు యే కోరికా, అవసరమూ ఉండవచ్చు, ఉండక పోనూవచ్చు. వీటిని భయంతో కాకుండా కేవలము భక్తితోనో, దైవ చింతతోనో చెయ్యాలి. ఈ దానాలు అన్నీ కూడా, మూడో కంటికి తెలియకుండా, తమ గొప్పకోసమో, ఇతరుల మెప్పు కోసమో కాకుండా చేసినపుడే, ఫలితాలు సఫలవంతము అవుతాయి. ఈ మధ్య మనం ఎక్కువగా చూస్తున్నవి రెండు రకాలు... ప్రతిష్టాత్మక దానాలు, ప్రేరక దానాలు. ఎదుటి వారు ఎంత ఇచ్చారు అని తెలుసుకొని, తన పేరు ప్రఖ్యాతులు, ప్రతిష్టలు పెంచు కోవడం, తద్వారా ప్రచారం కోసం వారు ఇచ్చిన దానికంటే తాను ఎక్కువ దానం చేయడాన్నే ప్రతిష్టాత్మక దానాలు అంటారు. నేను దానం చేస్తున్నాను, నేను చేసే ఈ దానాన్ని పదిమందికి తెలిసే విధంగా బోర్డులు పెట్టించండి. ప్రచారం చేయండి. అది చూసి ఇతరులు కూడా దానం చేస్తారు అని అంటూ దానం చేసేవారి దానాన్ని ప్రేరక దానాలు అంటారు. నిజానికి దాన ధర్మాలు ఆచరించడానికి పూర్వం కొన్ని నియమాలు, కట్టుబాట్లూ ఏర్పరచారు. దానము చేసే దాత, తనకు ఏ విధమైన నివారింపలేని రోగాలు లేనప్పుడు, పాప సంచితుడు కానపుడు, పాతకాలు చుట్టుకొని లేనపుడు, తాను అనేక పుణ్యాలు చేసి, సద్గుణ సంపన్నుడై ఉన్నపుడు, ధనాన్ని నీతి, న్యాయ, ధర్మ మార్గములలో సంపాదించి నప్పుడు మాత్రమే దానము చేయుటకు అర్హుడు. దానము మీద శ్రద్ధ, భక్తి కలిగి ఉండటము, దానమనేది పుణ్య కార్యము అనే ఉద్దేశము కలిగి ఉండి దానం చేయుట ముఖ్యము. అంతే కాదు, గ్రహీత కూడా ఆ దానమును స్వీకరించుటకు అర్హుడై ఉండాలి. గ్రహీత చెడు అలవాట్లు, చెడు శీలము కలిగి ఉండరాదు. అయితే తాము ఇచ్చే వస్తువులు, పదార్థములు ఉపయోగ యోగ్యములుగా ఉండాలి. పాచిపోయిన, నిరుపయోగ వస్తువులు, పాడైపోయిన పదార్థాలు, పాలివ్వక వట్టిపోయిన ఆవులు, ఇతర లోహములను కలిపిన మిశ్రమ బంగారము వంటివి దానంగా ఇవ్వరాదు. తనకు చెందని వస్తువులు పదార్థములను ఎన్నటికీ దానము చేయరాదు, తాము స్వీకరించేవి అటువంటివే అని తెలిస్తే, తీసుకొనే వారు కూడా వాటిని తీసుకోరాదు. ఇవి రెండూ పాపమే. దాత, గ్రహీత కూడా, అక్రమ మార్గాల ద్వారా సంపాదించిన ధనమును దానములో విసర్జించాలి. అట్టి వాటిని ఇవ్వరాదు, తీసుకొనరాదు. అలాచేస్తే జీవితంలో విపరీత పరిణామాలు కలుగుతాయి. ఒక గృహస్తు, తన శక్తికి మించిన దానాలు ఎన్నటికీ చేయరాదు. గురువులు పుణ్యము వస్తుందని చెప్పారు కదా అని అప్పులు చేసి దానములు ఇవ్వరాదు. తాను ఇచ్చే దానము వలన తన కుటుంబ సభ్యులు కష్టాలను, నష్టాలను అనుభవించరాదు. సాధారణంగా, గృహస్తులు తమ ఆదాయములో కనీసము పది శాతము వరకూ దానంగా ఇవ్వవచ్చు. అంటే కనీసము పదిశాతం మాత్రమే అనికాదు. తమ స్తోమతను బట్టి కూడా దానం చెయ్యవచ్చు. ఎదుటి వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని దానం చేయాలి. ఇతరుల నుండీ అరువు తెచ్చుకున్నవీ, ఇతరులు తమవద్ద రక్షణకోసము ఉంచినవీ దానాలు ఇవ్వరాదు. ఇక గ్రహీతలు కూడా, స్వధర్మానికి సంబంధించని వాటిని దానాలుగా స్వీకరించరాదు. దానం ఇస్తానని వాగ్దానం చేసి ఇవ్వక పోవడం, ఒకసారి దానము ఇచ్చిన తరువాత దాని గురించి ప్రశ్నించడం లేదా తిరిగి వెనుకకు తీసుకోవడం వల్ల పాపానికి లోనౌతారు. దానము ఇస్తానని మాట ఇచ్చిఉంటే, ఆమాట తిరిగి తీసుకోరాదు. తప్పకుండా దానము ఇచ్చే తీరవలెను. సాకులు చెప్పి తిప్పుకొని తిరగడం కూడా పాపమే. దానములు అన్నిటిలోకి గోదానము, సువర్ణ దానము, తులాపురుష దానములు గొప్పవిగా చెపుతారు. కానీ వాటికన్నా జ్ఞానదానము, విద్యాదానము, ధర్మమునకు సంబంధించిన

# నల్గొండ జిల్లా ఐఎస్ఐ తీవ్రవాదుల అడ్డా !

**మదర్సాల పై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ?**
**నల్గొండ ఉగ్రవాదులకు సేఫ్ జోన్ గా మారింది... కలెక్టర్, ఎస్పీ లు మదర్సాల ను కూడా చెక్ చేయాలి.**
**ఉమ్మడి నల్గొండ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో అవినీతి పెరిగింది... ఎంపీ రఘునందన్ రావు వివాదాస్పద వ్యాఖ్యలు.**






**ప్రభాత సూర్య ,మే 3 తెలంగాణ బ్యూరో :** "నల్లగొండ జిల్లా ఆ రెండు తీవ్ర వాదాలకు అడ్డాగా మారిందని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన అటల్ బిహారీ వాజపేయి శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ... సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ... నల్గొండ సెన్సిటివ్ జిల్లా అని, వామపక్ష తీవ్రవాదం, ఐఎస్ఐ తీవ్రవాదం అన్నింటికీ అడ్డాగా నల్గొండ ఉపయోగపడుతోందని హాట్ కామెంట్స్ చేశారు. దేశంలో ఎక్కడ ఉగ్రదాడులు జరిగినా, దానికి మూలాలు నల్లగొండలో కనపడుతున్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు నల్లగొండ 'సేఫ్ జోన్' గా మారిందన్న ఆయన వ్యాఖ్యలు రాజకీయ, మత వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. బీజేపీ ఎదుగుదలకు ఈ రెండు తీవ్రవాద సంస్థలకు సంబంధించిన వ్యక్తులు అడ్డుపడుతుంటే, బీజేపీ కార్యకర్తలు ప్రాణ త్యాగాలకు తెగించి ఇక్కడ పార్టీని నడిపిస్తున్నారని తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడిలో మతం పేరు మీద హిందువులను కాల్చి చంపిన తర్వాత దేశం ఎక్కడికి పోతుందో సమాజం ఆలోచించాలని అన్నారు. రకరకాల జీహాద్ ల పేరుతో వచ్చి, ఇవాళ మదర్సాల పేరుతో జీహాద్ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎవరి అనుమతితో మదర్సాలు నడుస్తున్నాయని ప్రశ్నించిన ఆయన.. మదర్సాలపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ విమర్శలు గుప్పించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ లు స్కూళ్లు, కాలేజీలను తనిఖీ చేసినట్టే మదర్సాలను కూడా తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. మదర్సాలలో ఎవరు ఉంటున్నారు.. వారికి నేర్పిస్తున్న కోర్సులు ఏంటి అనేవి విచారణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కుల గణనలో తప్పులు జరిగినట్లు కాంగ్రెస్ నేతలే ఒప్పుకుంటున్నారని, రాష్ట్రంలో కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మదర్సాల గురించి కూడా ఆలోచించాలని చెప్పారు.

ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా ధాన్యం కొనుగోళ్లలో అవినీతి పెరిగిందని, అన్నదాతలను నిరాశలో ముంచేశారని విమర్శించారు. ఎస్సెల్బీసీ టన్నెల్ ప్రమాద ఘటనలో మృతదేహాలను బయటకు తీయలేని చేతకాని ప్రభుత్వమిదని ఆరోపించారు. నల్గొండ లాంటి ప్రాంతాల్లో ఐఎస్ఐ ఉగ్రవాదులు వచ్చి నేరాలు, ఘోరాలు చేస్తుంటే జిల్లా ఎస్పీ, కలెక్టర్లకు మదర్సాలు, రోహింగ్యాలు, బంగ్లాదేశీయుల లెక్కలు చెప్పడానికి మనసు రావట్లేదని అన్నారు. రాష్ట్రంలో అధికారం మారినప్పుడల్లా అధికార యంత్రాంగం వారికి బాకా ఊదడం తప్ప గ్రౌండ్ లెవెల్ లో జరుగుతున్న తప్పొప్పులను చూడటంలో పూర్తిగా విఫలమతున్నారని ఆరోపించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సికింద్రాబాద్ లో ముత్యాలమ్మ గుడి ఘటనలో, మెదక్ పార్లమెంట్ సదాశివ పేట ఘటనలో నిన్న కొమురవెల్లి లో జరిగిన ఘటనలో మతిస్థిమితం లేని వాళ్లు అందరూ గుళ్ల కే వెళుతున్నారని అన్నారు. ఏ ఒక్కరోజు కూడా మసీదులో గానీ, చర్చిలో గానీ మతిస్థిమితం లేని వ్యక్తి వెళ్లి యూరిన్ పాస్ చేసినట్టు వార్తలు కనిపించలేదని తెలిపారు. కొమురవెల్లి ఘటనలో పోలీసులు మతిస్థిమితం లేని వ్యక్తి దైవ విగ్రహంపై యూరిన్ పాస్ చేశారని చెబుతున్నారని, అలాగే జిన్నారం ఘటనలో కోతులు వెళ్లి విగ్రహాన్ని ఊపి పడేశాయని చెబుతున్నారని, కోతులు పడేసేలా తెలికగా విగ్రహాలు ఉంటాయా అని బీజేపీ ఎంపీ ప్రశ్నించారు.

## టీఎస్ఈఈయూ 327 యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు





**మునుగోడు,మే 03( ప్రభాత సూర్య )** మునుగోడు మండల కేంద్రంలో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 327 యూనియన్ మునుగోడు సెక్షన్ లీడర్ పెరుమాల్ల నరసింహ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యుత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఐఎన్టియుసి, తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డిస్కాం ప్రెసిడెంట్ ఏం సురేష్ కుమార్ పాల్గొని యూనియన్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు.. విద్యుత్ కార్మికులు ఆర్టిజన్లు ఎదుర్కొంటున్న సమస్యలు సాధన కోసం 327 యూనియన్ పని చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు యూనియన్ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డివిజన్ ప్రెసిడెంట్ కే సమ్మిరెడ్డి, సెక్రటరీ పాండు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకరయ్య, సెక్షన్ లీడర్ పెరుమాళ్ళ నరసింహ, సిహెచ్ నాగయ్య స్వామి రెడ్డి ,వెంకటరమణ భిక్షమయ్య, ముత్యం, వరప్రసాద్ , మోహన్ రెడ్డి, అనిల్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు..



## హిందూ స్మశాన వాటికల్లో సమస్యలను పరిష్కరించాలి.

**ప్రభాత సూర్య,కల్వకుర్తి:** హిందూ స్మశాన వాటికలను అభివృద్ధి చేయాలని బిజెపి నాయకులు కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ షేక్ మహమ్మద్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలోని హిందూ స్మశానవాటికలను పట్టించుకునే నాధుడే లేడని కనీస సదుపాయాలు లేక హిందువులు తీవ్ర ఆవేదనకు గురి అవుతున్నారు. కల్వకుర్తి పట్టణంలోని స్మశాన వాటికలలో కనీస సదుపాయాలైన కరెంటు లైట్లు కుళాయి నీళ్లు
దుస్తులు మార్చుకునే గదులు లేవు స్మశాన వాటికలకు రక్షణగా కాటికాపర్లు కూడా లేరని స్మశాన వాటికలు అన్ని కూడా కంపచెట్లతో చెత్తాచెదారంతో నిండిపోయాయి. సమాధి కోసం గుంత తవ్వడానికి కంపచెట్లను తొలగించడానికి జెసిబి లు వాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పట్టణంలో ఎవరైనా హిందువు చనిపోతే స్మశాన వాటికకు తీసుకెళ్లడానికి మున్సిపాలిటీలో ఒకే వాహనం ఒకే వాటర్ ట్యాంకర్



ఉన్నాయి. ఒకే రోజు ఇద్దరు లేదా ముగ్గురు చనిపోతే తమ వంతు కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి దాపురించింది. 2019లో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా స్మశాన వాటికలను పునరుద్ధరించాలని జీవో తెచ్చింది స్మశాన వాటికల కోసం ప్రత్యేక నిధులు కేటాయించింది. కానీ కల్వకుర్తి పట్టణంలో గల హిందూ స్మశాన వాటికలు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డాయి ఒక్కరూపాయి కూడా అభివృద్ధికి కేటాయించలేదు.
గత కేసీఆర్ ప్రభుత్వం గానీ ఇప్పటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గానీ హిందువులకు ఎలాంటి విలువ ఇవ్వలేదు. కనీసం చనిపోయిన తర్వాత అయినా హిందువులను ప్రశాంతంగా దహన సంస్కారాలు చేసుకునే సౌకర్యాలు సదుపాయాలు కల్పించాలని అలాగే కల్వకుర్తి పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు అవసరాలకోసం10 ఎకరాలలో అన్ని హంగులతో నూతనంగా స్మశానవాటికను నిర్మించాలని బిజెపి పార్టీ డిమాండ్ చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొగిలి దుర్గాప్రసాద్, గుర్రాల రాంభూపాల్ రెడ్డి, నరేడ్ల శేఖర్ రెడ్డి, బోడ నరసింహ, సూర్య కృష్ణ గౌడ్, గన్నోజు బాబిదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులేక ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలు అవస్థలు.....

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్**



**రాజాపేట, మే 03( ప్రభాత సూర్య ):** స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో ప్రజా ప్రతినిధులు లేకపోవడం కారణంగా ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ సమస్యల మధ్య జీవనం కొనసాగిస్తున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఎస్సి జిల్లా నాయకులు, నది జలాల సాధన సమితి కన్వీనర్ ఎర్రకోకుల జస్వంత్, బుడిగ జంగాల జిల్లా అధ్యక్షులు చింతల రాజు తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ప్రజల కనీస అవసరాలు కూడా తీరడం లేదని రోజురోజుకు సమస్యలు పెరుగుతున్నాయని తాగునీటి సమస్య పరిష్కారం జరగడంలేదని అన్నారు. పారిశుద్ధ్యం, గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు ఎదురవుతున్న చిన్నచిన్న సమస్యలు పరిష్కారం కావడం లేదని గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు చొరవ చూపడం లేదన్నారు. ఎర్ర గోకుల జస్వంత్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని, ఇప్పటికే పలు కారణాలవల్ల తక్కువ దిగుబడి ఎక్కువ పెట్టుబడి రైతులకు శాతంగా మారిందని మధ్య దళారీలు రైస్ మిల్లులకు నేరుగా ధాన్యం విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## ధనకుంట విషయంలో హై కోర్టు కీలక ఆదేశాలు



**ప్రభాత సూర్య,డిండి:** గుండ్లపల్లి(డిండి) గ్రామంలో సర్వే నంబరు 14 లోని 25.19 ఎకరాల శిఖం భూమిని ఫార్మ్ ప్లాట్లుగా మారుస్తున్న విషయంలో పలువురు రైతులు మరియు గ్రామస్తులు ధనకుంటను పరిరక్షించాలని కోరుతూ తెలంగాణ ఉన్నత న్యాయస్థానంను ఆశ్రయించారు. శుక్రవారం రోజు కేసును పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి సి. వి. భాస్కర్ రెడ్డి ధనకుంటలో ఎటువంటి పనులు జరపవద్దని, రెవెన్యూ మరియు నీటి పారుదల శాఖలను సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. తెలంగాణ ఉన్నత న్యాయస్థానం ఆదేశాల పట్ల గుండ్లపల్లి( డిండి) రైతులు మరియు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## విద్యార్థి భరత్ లక్ష్యం సాధించేవరకు అండగా ఉంటా

**పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన భరత్ కు కలెక్టర్ అభినందనలు**





**సంస్థాన్ నారాయణపుర్, మే 03( ప్రభాత సూర్య)** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని కంకణాలగూడెం గ్రామపంచాయతీ శేరిగూడెం గ్రామానికి చెందిన భరత్ చంద్ర చారి విద్యార్థి ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు దత్తత తీసుకొని విద్యార్థి చదువు కోసం అండగా ఉండి పదవ తరగతి ఫలితాలు విడుదలైన సందర్భంగా 73% మార్కులతో ఉత్తీర్ణత పొందిన భరత్ చంద్ర కుటుంబాన్ని శనివారం రోజున ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో సహా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేపటి భవిష్యత్తులో కూడా నీ లక్ష్యం సాధించేవరకు అండగా ఉంటానని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చి విద్యార్థికి అభినందనలు తెలిపారు. అనంతరం ఐదువేల రూపాయలు నెల సరిపడ నిత్యవసర సరుకులను కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు సేవ చేయడమే లక్ష్యం. డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు.





**చండూరు,మే 03 ( ప్రభాత సూర్య ) :** నిరుపేదలకు సేవ చేయడమే లక్ష్యంగా గాంధీజీ ఫౌండేషన్ పనిచేస్తుందని గాంధీజీ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోడి అరుణ లు అన్నారు. రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలనే లక్ష్యంతో గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగా శనివారం నాడు స్థానిక గాంధీజీ విద్యా సంస్థల యందు తన కుటుంబ సభ్యులతో కలిసి 17 వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోడి అరుణలు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారు. అలాగే గాంధీజీ విద్యాసంస్థల ద్వారా తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు చాలా తక్కువ ఫీజులతో విద్యనందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న గౌడ్, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, కోడి ప్రీతి, కోడి శృతి, జెల్ల వివేక్, జెల్ల ధీరజ్, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం బహూకరణ



**సంస్థాన్ నారాయణపూర్, మే 04( ప్రభాత సూర్య):** సూర్యాపేట జిల్లా మోతే మండల కేంద్రంలోని స్వస్తిక్ గార్డెన్లో, టిఎన్ఆర్ న్యూస్ ఛానల్ చైర్మన్ మొగిలిచర్ల నాగరాజు – సింధు దంపతుల వివాహ వేడుకలో, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని, బాలు టీవీ కేబుల్ ఛానల్ చైర్మన్ ఉప్పల పెల్లి బాలక్రిష్ణ, ఏటీవీ ఇండియా ఛానల్ చైర్మన్ మొహమ్మద్ అలీ పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలియజేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెళ్లి అనేది రెండు మనసులు ఒప్పందం మాత్రమే అని స్వర్గం, నరకం లో ఎక్కడ రాసి ఉండదని వారు అన్నారు.

## పదవ తరగతి టాపర్‌లను సన్మానించిన బీజేపీ నాయకులు



**రాయికల్,మే 03( ప్రభాత సూర్య):** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని రామాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో చదివి పదవ తరగతిలో ఉత్తమ మార్కులు పొంది ప్రథమ స్థానం సాధించిన ఎనుగంటి ప్రసన్న లక్ష్మి, ద్వితీయ స్థానం సాధించిన కట్కం అక్షయ లను బీజేపీ నాయకులు ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ మార్కులు సాధించి, గ్రామానికి మంచి పేరు తెచ్చిన విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్, మాజీ ఉపసర్పంచ్ ఆర్మూరు నరేందర్, నాయకులు కోల శంకర్, బోయిని నరేందర్, ఎనుగంటి నాగరాజు, వట్టిమల్ల శ్రీనివాస్, బంటి, కటకం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఈటల రాజేందర్‌ని అవమానించినందుకే శిలాఫలకం తొలగింపు

**మేము గ్రంథాలయ శాఖ అధికారులను ప్రశ్నిస్తుంటే**
**బిఆర్ఎస్ నాయకులు ఎందుకు భుజాలు తడుముకుంటున్నారు**
**బి.యన్ రెడ్డి నగర్ లో దిగజారుడు రాజకీయాలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు –**
**బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు కొంతం నవ కిషోర్ రెడ్డి**



**ఎల్బీనగర్, మే03( ప్రభాత సూర్య) :** ఈ నెల 1వ తేదీన ఎన్జీవోస్ కాలనీ గ్రంథాలయ ప్రాంగణంలో గ్రంథాలయ భవనం యొక్క శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పేరును ప్రోటోకాల్ ఉల్లంఘిస్తూ తీవ్రంగా అవమానించారని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు కొంతం నవ కిషోర్ రెడ్డి గుర్తు చేశారు. శనివారం బి.యన్.రెడ్డి నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రోటోకాల్ కు విరుద్ధంగా ఎమ్మెల్యే తర్వాత ఎంపీ పేరును పెట్టడంతో పాటు చిన్న చిన్న అక్షరాలతో పెట్టడం దుర్మార్గమన్నారు . దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గమైన మల్కాజ్గిరి నుంచి అత్యధిక ఓట్ల మెజార్టీలతో గెలిచిన ఎంపీ ఈటెల రాజేందర్ ని అవమానించడం సిగ్గుచేటని ఆరోపించారు. ఈ విషయమై బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి గ్రంథాలయ శాఖ అధికారులను ప్రశ్నించగా ఒకరిపై ఒకరు అబద్ధాలు చెప్పి తమకు సంబంధం లేదన్నట్లుగా తప్పించుకున్నారని అన్నారు. అందుకోసమే శిలాఫలకం కూల్చివేత చర్యలకు పూనుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని వివరించారు. దీనికి స్పందించాల్సిన ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ లేదా గ్రంథాలయ శాఖ అధికారులు కానీ టిఆర్ఎస్ నాయకులు భుజాలు తడుము కుంటూ ముందుకు రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని ఆరోపించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తన చోటామోటా అనుచరులతో చదువు సంధ్య లేని సన్నాసులతో బిజెపి నాయకుల పై వ్యక్తిగత విమర్శలకు దిగడం హేయమైన చర్యని ఖండిస్తున్నామన్నారు. శిలాఫలకాలు పగలగొట్టే సంస్కృతి తమది కాదని, తామేదో శుద్ధ పూసలమన్నట్టుగా మాట్లాడడం బి ఆర్ ఎస్ నాయకులకు తగదని అన్నారు. 2023లో మనసురాబాద్ డివిజన్లో షటిల్ షెడ్ నిర్మాణం శిలాఫలకంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పేరు లేదని ఆ శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన చరిత్ర బిఆర్ఎస్ నాయకులు మరిచిపోయారా అని నవ కిషోర్ రెడ్డి గుర్తు చేశారు. ఆ సంఘటన నేపథ్యంలో ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ లో కేసు కూడా నమోదు అయ్యిందని, బి.ఎన్.రెడ్డి నగర్ లో ఉన్న కళ్ళులేని కబోదుల్లాగా వ్యవహరిస్తున్న బిఆర్ఎస్ నాయకులు దానిని గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. సచివాలయ నగర్ సిమ్మింగ్ పూల్ శిలాఫలకంపై టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అరవింద్ రెడ్డి పేరు ఎలా వచ్చిందని, ఏ హోదాలో ఆ పేరును పెట్టారని ఆయన ప్రశ్నించారు. ఎలాంటి అర్హత లేని వ్యక్తి పేరు శిలాఫలకాలపై పెడుతూ భారత పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ పేరు అవమానిస్తే మేము ఎలా సహిస్తామని అన్నారు. పార్టీ కోసం పార్టీ నాయకత్వాన్ని రక్షించు కునేందుకు ప్రతి బిజెపి కార్యకర్త సైనికుల్లా ముందుకు సాగాలని గుర్తు చేశారు. మా స్థానిక బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ చేస్తున్న అభివృద్ధిని ఓర్చుకోలేక కావాలని టార్గెట్ చేస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్న బి ఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పే రోజులు ముందే ఉన్నాయని వారు హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, శ్రీధర్ రావు, జైపాల్ రెడ్డి, శివ శంకర్ గౌడ్, మహేందర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, సుధీర్, కామేష్,వెంకట్ రెడ్డి,ప్రభాకర్, రాజేంద్రప్రసాద్, రమేష్, మధుసూద, విజయ్, కిషోర్ కుమార్, గౌరీ శంకర్, ఉప్పల సురేష్ కుమార్, సాయి శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# 85 కిలోమీటర్లకు మెట్రో డీపీఆర్ రెడీ

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రెండో దశ 'బి' భాగంగా జేబీఎస్ నుండి మేడ్చల్ (24 కి.మీ.), జేబీఎస్ నుండి శామీర్‌పేట (21 కి.మీ.), శంషాబాద్ విమానాశ్రయం నుండి ఫ్యూచర్ సిటీ (40 కి.మీ.) వరకు మూడు కీలకమైన మెట్రో మార్గాల సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) సిద్ధమైంది. ప్రస్తుతం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ బోర్డు ఆమోదం కోసం ఎదురుచూస్తోంది. ఆమోదం తర్వాత రాష్ట్ర మంత్రివర్గం చర్చించి కేంద్రానికి పంపుతుంది. జేబీఎస్ వద్ద ప్రపంచ స్థాయి మెట్రో హబ్‌ను అభివృద్ధి చేయాలని కూడా ప్రతిపాదన ఉంది.. దీని రూపకల్పన జపాన్‌లోని రవాణా వ్యవస్థను స్ఫూర్తిగా తీసుకుంటుంది.హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్ట్ తన రెండో దశ విస్తరణకు వేగంగా అడుగులు వేస్తోంది. రెండో దశ 'బి'లో భాగంగా ప్రతిపాదించిన కీలకమైన మార్గాల సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) సిద్ధమైంది. ఈ డీపీఆర్‌ను హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ బోర్డు ఆమోదించాల్సి ఉంది. బోర్డు ఆమోదం తర్వాత.. రాష్ట్ర మంత్రివర్గం దీనిపై చర్చించి ఆమోదం తెలుపుతుంది. అనంతరం.. తుది అనుమతి కోసం డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి పంపుతారు.రెండో దశ 'బి'లో హైదరాబాద్ నగరంలోని ఉత్తర ప్రాంతాలకు మెట్రో అనుసంధానాన్ని విస్తరించేందుకు ముఖ్యమైన ప్రతిపాదనలు ఉన్నాయి. ఇందులో జూబ్లీ బస్ స్టేషన్ (జేబీఎస్) నుండి మేడ్చల్ వరకు 24 కిలోమీటర్ల మేర ఒక మార్గం, అలాగే జేబీఎస్ నుండి శామీర్‌పేట వరకు 21 కిలోమీటర్ల మేర మరొక మార్గం ప్రతిపాదించబడ్డాయి. వీటితో పాటు.. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ఫ్యూచర్ సిటీ వరకు దాదాపు 40 కిలోమీటర్ల పొడవైన మెట్రో మార్గం యొక్క డీపీఆర్‌ను కూడా సిద్ధం చేశారు. విమానాశ్రయం నుండి ఫ్యూచర్ సిటీకి వెళ్లే మెట్రో మార్గం ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ నుండి ప్రారంభమై.. కొత్తగా ప్రతిపాదించిన మెట్రో రైలు డిపో పక్కనుంచి.. విమానాశ్రయ సరిహద్దు గోడ వెంబడి ఆకాశ మార్గంలో కొనసాగుతుంది. ఇది మాన్సాన్‌పల్లి, బహదూర్‌గూడ, పెద్ద గోల్కొండ ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ఎగ్జిట్, తుక్కుగూడ ఎగ్జిట్, రావిర్యాల్ ఎగ్జిట్ వరకు సర్వీస్ రోడ్డులో వెళ్లేలా ప్రణాళిక రూపొందించారు. అక్కడి నుండి, ప్రభుత్వం కొత్తగా నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ రహదారి ద్వారా కొంగరకలాన్, లేమూర్, తిమ్మాపూర్, రాచలూరు, గుమ్మడవెల్లి, పంజగూడ , మీర్‌ఖాన్‌పేట వరకు దాదాపు 22 కిలోమీటర్ల మేర ఈ మార్గం విస్తరించనుంది.ఈ డీపీఆర్‌ను మొదట హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) బోర్డు ఆమోదించాలి. ప్రభుత్వ ప్రధాన




కార్యదర్శి ఈ బోర్డుకు ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఇందులో ఎండీతో పాటు పురపాలక, పట్టణాభివృద్ధి, ఆర్థిక, పరిశ్రమలు, ఐటీ శాఖల కార్యదర్శులు మరియు హెచ్ఎండీఏ కమిషనర్ డైరెక్టర్లుగా ఉంటారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు.. జేబీఎస్ వద్ద 30 ఎకరాల విస్తీర్ణంలో ప్రపంచ స్థాయి మెట్రో హబ్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఇటీవల ముఖ్యమంత్రితో పాటు జపాన్ పర్యటనకు వెళ్లిన మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, అక్కడి అనుభవాలను ఈ మెట్రో హబ్‌లో పొందుపరిచేందుకు కృషి చేస్తున్నారు. జపాన్‌లో బుల్లెట్ రైళ్లు, మెట్రో , సాధారణ రైలు సదుపాయా లు ఒకదానితో మరొకటి అనుసంధానించబడి ఉంటాయి. ప్రయాణికులు ఒక రైలు నుండి మరొక రైలుకు సులభంగా మారేలా ఈ వ్యవస్థ రూపొందించబడింది. ఇదే తరహా అనుసంధాన వ్యవస్థను జేబీఎస్ మెట్రో హబ్‌లో కూడా ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు.

### వివరాలు పంపించండి... కిషన్ వినతి

నగరంలో మెట్రోరైలు విస్తరణ కోసం వెంటనే ప్రతిపాదనలు పంపించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఆదేశించారు. కేంద్రమంత్రి ఆధ్వర్యం లో శుక్రవారం ఎంసీహెచ్ హెచ్ఆర్డీలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు. కేంద్రనిధులతో జరుగుతున్న కార్యక్రమాలపై కేంద్రమంత్రి ప్రత్యేకంగా సమీక్ష నిర్వ హించారు.మెట్రోరైలు ప్రాజెక్టులో అఫ్జల్‌గంజ్ వరకే పరిమితమైన ఫస్ట్ ఫేజ్ ను విస్తరించి..సెకండ్, థర్డ్, ఫోర్త్ ఫేజ్‌ల కోసం ప్రతిపాదనలు వెంటనే కేంద్రప్రభుత్వానికి పంపించాలని సూచిస్తున్నట్లు తెలిపారు. మెట్రోరైలు వివరాలు అందితే కేంద్రప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు, రుణాలు లభించేలా సహకరిస్తామని స్పష్టం చేశారు.రాష్ట్ర అభివృద్ధిలో మొదట ప్రతిబింబించేది హైదరాబాద్ సిటీ అని.. అభివృద్ధి అంటే కేవలం హైటె క్ సిటీ కాదని.. ఓల్డ్ సిటీ, గౌలిగూడ, అం బర్‌పేట్, సనత్‌నగర్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాలూ కీలకమని అన్నారు. హైదరాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, పాతబస్తీ ప్రాంతాల్లో మౌలిక వసతుల కొరత, ప్రాథమిక సౌకర్యాల సమస్యలు మరింతగా తలెత్తుతున్నాయని..హైటెక్ సిటీతో పా టు ఓల్డ్‌సిటీ అభివృద్ధిపై సమాన దృష్టితో ముందు కు సాగాల్సిన అవసరం ఉందన్నారు. జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ సంస్థలు నగర మౌలిక వసతుల కల్పనలో కీలకపాత్ర పోషిస్తున్నాయని, నిధుల కొరత లేకుండా చూ సేందుకు చర్యలు తీసుకోవాలన్నా రు. జీహెచ్ఎంసీ ఊహించని స్థాయి లో విస్తరిస్తూ జనాభా భారీగా పెరుగుతున్న నేప థ్యంలో మౌలికవ సతులపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందన్నారు. కేంద్రం ప్రవేశపెట్టే పథకాలకు రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను కేటాయించకపోవడం వల్లే నిధులు ఖర్చు చేయ లేని దుస్థితి ఏర్పడుతోందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. అధికారులు రాష్ట్రంలోని సమస్యలను తమ దృష్టి కి తీసుకువస్తే కేంద్రం నుంచి ఎన్ని నిధులై నా తీసుకువస్తామని తెలిపారు.

## ఘనంగా సాంబరాజు రవి జయంతి

**కీఎశేఎ సాంబరాజు రవి చిత్రపటానికి పూలమాల వేసి జయంతిని జరుపుకున్న టి ఆర్ ఆర్ ఎస్ నాయకులు**



**మేడ్చల్ మల్కాజిగిరి, మే 03( ప్రభాత సూర్య):** సాంబరాజు రవి మృతి టిఆర్ ఆర్ ఎస్ కు తీరని లోటని సాంబరాజు రవి ఆశయాలను కొనసాగిస్తామని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ గోపి రజక, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిపాక లక్ష్మణ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్ అన్నారు, శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ నగర్ లోని ధోబి ఘాట్ చాకలి ఐలమ్మ కాలనీలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కీఎశేఎ సాంబరాజు రవి చిత్రపటానికి పూలమాల వేసి 41వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్ మాట్లాడుతూ ఆర్ఎంపి డాక్టర్ గా సమాజానికి సేవలందిస్తూ,టీ ఆర్ ఆర్ ఎస్ లో అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా తనదైన పాత్ర పోషించడమే కాకుండా అందరి మన్ననలను చురగొన్న మంచికి మారుపేరు రవన్న. ఆయన చేసిన సేవలను ఈసందర్భంగా నాయకులు గుర్తుచేసుకుంటూ ఆయనలా నేటి యువత రజక సమాజం కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, రాష్ట్ర యూత్ మీడియా సెక్రటరీ రాపర్తి అజయ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు మైలారం జనార్ధన్,కాప్ర మండల అధ్యక్షులు పొలాస సాయికుమార్, జవహర్ నగర్ అధ్యక్షులు సిహెచ్ యాదగిరి,అలుగునూరి సుభాష్,అలుగునూరి శోభన్ బాబు,మెంతెం మధు, ఇటిక్యాల సిద్దయ్య, సి హెచ్.సత్యయ్య , వి.రమేష్, కృష్ణ, సత్యనారాయణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## తాటి ముంజల వ్యాపారులను ఎక్సైజ్ పోలీసులు టార్గెట్

**ఎక్సైజ్ పోలీసుల ఆగడాలకు అడ్డే లేదు**
**అనుమతి ఉందా అంటూ 5వేలు డిమాండ్**



**సంస్థాన్ నారాయణపూర్, మే 03( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో ఎక్సైజ్ పోలీసుల ఆగడాలకు అడ్డే లేకుండా పోయింది తాటి ముంజలు అమ్ముకునే వ్యాపారులపై టార్గెట్ చేస్తూ తాటి ముంజలు లోడు చేసుకొని సదురు వ్యక్తి ఇంటిదగ్గర ఆపగా అనుమతి ఉందా ఎక్కడి నుంచి తెచ్చావని అపి బెదిరింపులకు గురిచేసి 5000 రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేయడంతో వెంటనే తాటి ముంజలు అమ్ముకునే వ్యక్తి నా దగ్గర అన్ని డబ్బులు లేవు సార్ 2000 ఇస్తానని తెలపడంతో 17వేల రూపాయలు ఫోన్ పే చేయగా మిగతా 300 నగదు రూపంలో చెల్లించడం జరిగింది. అనంతరం అవి తీసుకున్న తర్వాత రేపు ఉదయం హైదరాబాదుకు మా వాళ్లను పంపిస్తాను సిఐ,ఎస్ఐ కానిస్టేబుల్ లను కలుపుకొని అందరికీ ఐదుగురికి ఐదు డజన్ల ముంజలు కొట్టి పంపాలని హుకుం జారీ చేసిన ఆడియో రికార్డ్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఇలా ప్రజలకు న్యాయం చేయాల్సిన పోలీస్ అధికారులు కష్టపడి జీవనం సాగించుకునే వారికి ఇలా టార్గెట్ చేయడం కరెక్టు కాదని అంటున్నారు



## విద్యార్థులు ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోవాలి


**స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు చిలువేరు సైదులు**

**సంస్థాన్ నారాయణపూర్,మే 03( ప్రభాత సూర్య):** ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని సంస్థాన్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు చిలువేరు సైదులు కోరారు. సెలవులలో పిల్లలు తమ సమయాన్ని వృధా చేసుకోకుండా వేసవి శిక్షణ శిబిరాన్ని వినియోగించుకొవాలని అన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు యోగ సాధన, వాలీబాల్, ఆత్మ రక్షణ కోసం తైక్వాండో శిక్షణను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థులు మానసికంగా శారీరకంగా దృఢంగా తయారవుతారని తెలిపారు. యోగ సాధన ద్వారా జీవితంలో క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. ఇప్పటికే 60 మందికి పైగా విద్యార్థులు శిక్షణ శిబిరంలో పాల్గొంటున్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు అరటిపండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు సిలువేరు సైదులు, పత్రికా విలేకరులు ప్రభాకర్, చింతకింది సుధాకర్, ఆశా వర్కర్ సిలువేరు సరిత, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు యశ్వంత్ కుమార్, తైక్వాండో మాస్టర్ భరత్ పాల్గొన్నారు.





# ఒకే ఒక్క గ్లాస్ మీ జీవితాన్నే మార్చేస్తుంది



చిన్నప్పటి నుంచి ఆరోగ్య నిపుణులు, మన తల్లిదండ్రులు ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగమని సలహా ఇస్తున్నారు. ఉదయం లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీళ్లు తాగితే కడుపు పూర్తిగా శుభ్రం అవుతుందని చెబుతారు.. అయితే.. చాలా మంది దీన్ని లైట్ తీసుకుంటారు.. కానీ ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగడం వల్ల ఏమి జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? చిన్నప్పటి నుంచి ఆరోగ్య నిపుణులు, మన తల్లిదండ్రులు ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగమని సలహా ఇస్తున్నారు. ఉదయం లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీళ్లు తాగితే కడుపు పూర్తిగా శుభ్రం అవుతుందని చెబుతారు.. అయితే.. చాలా మంది దీన్ని లైట్ తీసుకుంటారు.. కానీ ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగడం వల్ల ఏమి జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? మీరు ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం అలవాటు చేసుకుంటే... ఈ సాధారణ అలవాటు మీ జీవితంలో చాలా పెద్ద, సానుకూల మార్పులను తీసుకురాగలదు. ఇది మాత్రమే కాదు, ఆయుర్వేదం నుండి సైన్స్ వరకు, ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు త్రాగడం ప్రయోజనకరంగా పరిగణిస్తారు. నిద్రలేవగానే ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల మీ శరీరంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది..? ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకోండి.. జీర్ణవ్యవస్థ బలంగా ఉంటుంది: ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల మీ జీర్ణవ్యవస్థకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది కడుపులో పేరుకుపోయిన గ్యాస్, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది. మీరు ఉదయం గోరువెచ్చని నీరు త్రాగినప్పుడు, అది మీ పేగు కండరాలను సడలించి, ప్రేగు కదలికలు సులభంగా జరుగుతాయి. ఇది మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది.. కడుపు తేలికగా అనిపిస్తుంది. డీటాక్సిఫికేషన్: ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల శరీరం డీటాక్సిఫికేషన్ పొందుతుంది. గోరువెచ్చని నీరు శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో దీన్ని తాగితే, శరీరం లోపలి నుండి శుభ్రపడి, చర్మం కాంతివంతంగా మారుతుంది. కొంతమంది దీనికి నిమ్మకాయ, తేనె కలుపుకుని తాగుతారు.. ఇది నిర్విషీకరణ ప్రక్రియలో మరింత సహాయపడుతుంది. జీవక్రియను పెంచుతుంది: మీరు బరువు తగ్గాలనుకుంటే, గోరువెచ్చని నీరు మీకు సహాయపడుతుంది. ఇది శరీరం జీవక్రియ రేటును పెంచుతుంది.. దీని కారణంగా కేలరీలు వేగంగా కరుగుతాయి. సమాచారం ప్రకారం, ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల రోజంతా శక్తి లభిస్తుంది.. శరీరం చురుకుగా ఉంటుంది. రక్త ప్రసరణ: ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల రక్త ప్రసరణ కూడా మెరుగుపడుతుంది. వేడి నీరు రక్త ధమనులను విస్తరిస్తుంది.. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది గుండె ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఇది గుండె కండరాలపై ఒత్తిడిని తగ్గిస్తుంది.. ఇంకా రక్తపోటును కూడా నియంత్రిస్తుంది. ప్రకాశవంతమైన చర్మం: ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల చర్మం కూడా ప్రకాశవంతంగా ఉంటుంది. శరీరం లోపలి భాగాన్ని సరిగ్గా శుభ్రం చేసినప్పుడు, దాని ప్రభావం ముఖంపై కూడా కనిపిస్తుంది. గోరువెచ్చని నీరు చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది.. మొటిమలు, ముడతలను తగ్గిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. చర్మ సంబంధిత సమస్యలతో బాధపడేవారు ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల ప్రయోజనకరంగా ఉంటుంది.

# ఇలాంటి లక్షణాలు కనిపిస్తే యూరిన్ ఇన్ఫెక్షనే..

వేసవిలో తరచుగా మూత్ర సంక్రమణ సమస్య ఉంటుంది. అయితే, దాని లక్షణాలు చాలా తక్కువగా కనిపిస్తాయి.. ఇన్ఫెక్షన్‌ను త్వరగా గుర్తించలేము. మూత్ర సంక్రమణ చాలా కాలం పాటు కొనసాగడం వల్ల అనేక తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. మూత్ర సంక్రమణ మూత్రాశయం, మూత్ర నాళం, మూత్రపిండాలకు సంబంధించిన తీవ్రమైన సమస్యలను కూడా కలిగిస్తుంది. వేసవిలో తరచుగా మూత్ర సంక్రమణ సమస్య ఉంటుంది. అయితే, దాని లక్షణాలు చాలా తక్కువగా కనిపిస్తాయి.. ఇన్ఫెక్షన్‌ను త్వరగా గుర్తించలేము. మూత్ర సంక్రమణ చాలా కాలం పాటు కొనసాగడం వల్ల అనేక తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. మూత్ర సంక్రమణ మూత్రాశయం, మూత్ర నాళం, మూత్రపిండాలకు సంబంధించిన తీవ్రమైన సమస్యలను కూడా కలిగిస్తుంది. అందువల్ల, యూరిన్ ఇన్ఫెక్షన్ లక్షణాలను త్వరగా గుర్తించి, దానికి చికిత్స పొందడం, తీవ్రమైన అనారోగ్యాన్ని నివారించడం చాలా ముఖ్యం.. అయితే.. వేసవిలో మూత్ర విసర్జనలో మార్పు అనిపిస్తే, వెంటనే మీ శరీరాన్ని హైడ్రేట్ చేయడం ప్రారంభించండి. ఇది ప్రారంభ దశలోనే యూరిన్ ఇన్ఫెక్షన్ ను నయం చేస్తుందని.. వైద్య నిపుణులు చెబుతున్నారు. మూత్ర సంక్రమణ అనేది మూత్ర నాళంలో (మూత్రపిండాలు, మూత్రాశయం, మూత్రనాళం) వచ్చే సంక్రమణం. ఇది సాధారణంగా బ్యాక్టీరియా ద్వారా జరుగుతుంది.. అయితే కొన్నిసార్లు వైరస్ లేదా శిలీంధ్రాల ద్వారా కూడా సంక్రమణ సంభవించవచ్చు. వేసవిలో, డీహైడ్రేషన్ కారణంగా మూత్ర సంక్రమణ తరచుగా సంభవిస్తుంది. వేడిలో తిరగడం వల్ల డీహైడ్రేషన్ ఏర్పడి .. దీనివల్ల యూరిన్ ఇన్ఫెక్షన్ వస్తుంది.. ఈ విషయాలను గుర్తుంచుకోవాలి.. దీనిని త్వరగా గుర్తించలేము. అయితే, మూత్ర సంక్రమణ ప్రారంభంలో కొన్ని లక్షణాలు బయటపడతాయి. కానీ ఆ లక్షణాలు చాలా తక్కువగా ఉంటాయి.. రోగులు వాటిని విస్మరిస్తారు. దీని కారణంగా ఇన్ఫెక్షన్ చాలా కాలం పాటు ఉంటుంది.. దాని కారణంగా అనేక తీవ్రమైన వ్యాధులు రోగిని చుట్టుముడతాయి. తరచూ మూత్ర సంక్రమణ మూత్రపిండాల్లో రాళ్లకు కారణమవుతుంది. ఇది కాకుండా, మూత్ర నాళంలో ఇన్ఫెక్షన్ ఉండవచ్చు.. ఇది చాలా నొప్పిని కలిగిస్తుంది. కొన్నిసార్లు యూరిన్ ఇన్ఫెక్షన్ కారణంగా యూరినరీ ట్రాక్ట్ కూడా ఇరుకుగా మారుతుంది.. దీనికి చికిత్స చేయడం చాలా కష్టమవుతుంది. వేసవిలో, డీహైడ్రేషన్ వల్ల కలిగే యూరిన్ ఇన్ఫెక్షన్ లక్షణాలు చాలా తక్కువగా ఉంటాయి. వీటిలో మూత్ర విసర్జన విధానంలో మార్పు.. రోజుకు రెండు లేదా మూడు సార్లు మాత్రమే మూత్ర విసర్జన చేయడం వంటివి ఉంటాయి. మూత్ర విసర్జన చేస్తున్నప్పుడు కొంచెం మంటగా అనిపించడం. మూత్రం పసుపు లేదా ముదురు రంగులోకి మారడం. మూత్ర నాళంలో ఎల్లప్పుడూ కొంచెం మంటగా అనిపించడం. ఇవి నిర్జలీకరణం వల్ల కలిగే మూత్ర సంక్రమణ ప్రారంభ లక్షణాలు.. డీహైడ్రేషన్ వల్ల మూత్ర ఉత్పత్తి తగ్గుతుంది. దీని కారణంగా మూత్ర నమూనా మారుతుంది. ఇది మొదటగా కనిపించే లక్షణం, కానీ రోగులు దీనిని విస్మరిస్తారు. ఈ లక్షణం కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. వేసవిలో మిమ్మల్ని మీరు హైడ్రేటెడ్ గా ఉంచుకోండి. రోజంతా తగినంత నీరు త్రాగండి.. ఎండలో బయటకు వెళ్ళినప్పుడు నీటిని ఎక్కువగా తాగండి.. మీరు నీళ్లు తాగకపోతే ఖచ్చితంగా వేరే ఏదైనా ద్రవం తాగండి. లస్సీ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం. సత్తు, రసం మొదలైనవి మిమ్మల్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడతాయి. వేసవిలో మూత్ర విసర్జనలో మార్పు అనిపిస్తే, వెంటనే మీ శరీరాన్ని హైడ్రేట్ చేయడం ప్రారంభించండి. ఇది ప్రారంభ దశలోనే మూత్ర సంక్రమణను నయం చేస్తుంది. వీలైనంత తక్కువగా ఎండలో బయటకు వెళ్లండి. మూత్ర సంక్రమణ.. అలాగే ఇతర లక్షణాలు ఇంకా కనిపిస్తే, వైద్యుడిని సందర్శించడంలో ఆలస్యం చేయవద్దు.




# నీటిలో వెండి కలుపుకుని తాగితే ఏమవుతుంది?

రాగి పాత్రలు లేదా మట్టితో చేసిన కుండలోని వాటర్ తాగితే ఆరోగ్యానికి మంచిదని, అవి సహజ వాటర్ ఫిల్టర్‌గా పని చేస్తాయని నిపుణులు చెబుతారు. ఇక వెండితో కలిపిన నీరు తాగితే అంతకు మించిన ప్రయోజనాలు ఉన్నాయని కొంతమంది ఫిట్‌నెస్ నిపుణులు సూచిస్తున్నారు. అయోడిన్.. వీటిని మార్కెట్లలో టాబ్లెట్ రూపంలో దొరుకుతాయి. వీటిని నీటిలో కలపడం వల్ల నీరు శుద్ధి అవుతాయి. కానీ ఈ పద్ధతిని ఖచ్చితంగా అవసరమైనప్పుడు మాత్రమే ఉపయోగించాలి. లేదంటే ఎలక్ట్రిక్ ప్యూరిఫైయర్లను కూడా ఉపయోగించవచ్చు. రాగి పాత్రలు లేదా మట్టితో చేసిన కుండలోని వాటర్ తాగితే ఆరోగ్యానికి మంచిదని, అవి సహజ వాటర్ ఫిల్టర్‌గా పని చేస్తాయని నిపుణులు చెబుతారు. ఇక వెండితో కలిపిన నీరు తాగితే అంతకు మించిన ప్రయోజనాలు ఉన్నాయని కొంతమంది ఫిట్‌నెస్ నిపుణులు సూచిస్తున్నారు. సర్టిఫైడ్ ఫిట్‌నెస్ కోచ్ తేజల్ ఫరేఖ్ అనే వ్యక్తి ఆచరించి చూపిస్తున్నాడు. ఈ విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అతను ఒక కుండ నీటిలో వెండి నాణెం వేసి తాగుతున్న వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. “నేను 10 సంవత్సరాలకు పైగా నా నీటి కుండలో వెండి నాణెం ఉంచుతున్నాను. ఇది నా కుటుంబ ఆరోగ్యానికి, ముఖ్యంగా నా పిల్లల రోగనిరోధక శక్తికి గేమ్-ఛేంజర్‌గా ఉంది! వెండిలో సహజ యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి నీటిని తాజాగా, హానికరమైన బ్యాక్టీరియా లేకుండా ఉంచుతాయి. ఇది పిల్లల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ప్రతిరోజూ స్వచ్ఛమైన, శుభ్రమైన నీటిని తాగేలా చేస్తుంది. జీవక్రియకు సంబంధించిన వ్యాధులను అరికడుతుంది. నీటితో కలిగే వ్యాధులతో పోరాడుతుంది. చర్మానికి ప్రయోజనకరంగా ఉంటుంది. సెల్యులార్ ఆరోగ్యాన్ని కూడా పెంచుతుంది”అని పరేఖ్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు పెట్టారు. సాధారణంగా వెండికి శీతలీకరణ లక్షణాలు ఉంటాయి. ఇవి అదనపు వేడిని సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. ఒత్తిడిని జయించి మనసుకు ప్రశాంతతను చేకూరుస్తుంది. మానసిక స్థిరత్వం లభిస్తుంది. శరీరంపై వెండిని ధరించడం వల్ల శక్తిని సమతుల్యం చేసే ప్రభావాన్ని కలిగి ఉందని, శక్తిని ప్రోత్సహిస్తుందని మరియు మానసిక మరియు శారీరక శక్తిని పెంచుతుందని నమ్ముతారు. వెండితో శుద్ధి చేసిన నీటిని నిరంతరం తీసుకోవడం వల్ల సెల్యులార్ ఆరోగ్యానికి మద్దతు లభిస్తుంది, ఇది దీర్ఘకాలిక ఆరోగ్యానికి దారితీస్తుంది” అని పరేఖ్ పేర్కొన్నారు. అయితే నీటిలో వేసే వెండినాణెం 99 శాతం స్వచ్ఛమైన వెండితో తయారు చేయబడి ఉండాలి. మలినాలు లేదా పూతలు లేకుండా ఉండేలా చూసుకోవాలి. నాణెంపై పాచు పేరుకుపోకుండా ఉండటానికి నిమ్మకాయ, బేకింగ్ సోడా వంటి సహజ క్లెన్సర్‌తో వారానికొకసారి శుభ్రం చేస్తూ ఉండాలి. నీటితో వెండి నాణెం కలిపే ముందు ఆ నీరు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. వెండి నీటి వడపోతకు ప్రత్యామ్నాయం కాదని పరేఖ్ అన్నారు.వెండి పాత్రలలో నీరు లేదా ఆహారం ప్రమాదకరం కాదని భావించినప్పటికీ, వెండి లోహాన్ని నీటిలో కలిపి తాగడం మంచిదని చెప్పలేమని లైఫ్ కోచ్ మరియు ఎనర్జీ హీలింగ్ థెరపిస్ట్ సోమా ఛటర్జీ అన్నారు. ముఖ్యంగా పిల్లలకు ఆ నీటిని తాగాలని సూచించకపోవడమే మంచిదని చెప్పారు. వెండి కలిపిన నీటిని తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు శాస్త్రీయంగా నిరూపించబడలేదు మరియు ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తాయి అని ముంబైలోని డైటీషియన్ జైనోవా షాల్బీ హాస్పిటల్ జినాల్ పటేల్ నొక్కి చెప్పారు. “వెండి కలిపిన నీటిని వాడటం వల్ల హానికరమైన దుష్ప్రభావాలు వస్తాయి. వెండి సమ్మేళనాలు తీసుకోవడం వల్ల ఆర్గిరియా వస్తుంది, ఇది తిరిగి మార్చలేని నీలం-బూడిద రంగు చర్మం రంగు మారడానికి కారణమవుతుంది. కాలేయం వంటి అవయవాలలో వెండి నానోపార్టికల్స్ పేరుకుపోవచ్చు, కాలక్రమేణా నష్టం కలిగిస్తుంది. వెండి వినియోగం నాడీ సంబంధిత నష్టానికి కూడా ముడిపడి ఉంటుంది”అని పటేల్ వాదించారు. అంతేకాకుండా, వెండి వినియోగం కొన్ని యాంటీబయాటిక్స్ మరియు మందుల ప్రయోజనాలకు ఆటంకం కలిగిస్తుంది. “వెండి కొంత జీర్ణశయాంతర చికాకు, విరేచనాలు మరియు కడుపు నొప్పిని కలిగిస్తుంది. జాగ్రత్తగా ఉండండి మరియు మీ తాగునీటిలో వెండిని ఉపయోగించకుండా ఉండండి. బదులుగా, ఆరోగ్యంగా ఉండటానికి శుభ్రమైన మరియు ఫిల్టర్ చేసిన నీటిని త్రాగండి. నిరూపించబడని నివారణలపై ఆధారపడటం మంచిది కాదు” అని పటేల్ అన్నారు.




## స్నానం నీటిలో చిటికెడు ఇది కలిపారంటే..
# ఊహించలేనన్ని అద్భుతాలు..!



స్నానం చేయడం మన దినచర్యలో ఒక ముఖ్యమైన భాగం. కొంతమంది స్నానం చేయడానికి నీటిలో కొద్దిగా రోజ్ వాటర్ లేదా పసుపు లేదా పచ్చి పాలు కలుపుతుంటారు. దీనివల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయ. అదేవిధంగా చాలా మంది నీటిలో చిటికెడు ఉప్పు కలుపుకుని స్నానం చేస్తుంటారు. మెగ్నీషియం, కాల్షియం, పొటాషియం వంటి అనేక ఖనిజాలతో సమృద్ధిగా ఉండే ఉప్పు శరీరానికి కూడా మేలు చేస్తుంది. నీటిలో ఉప్పు కలిపి స్నానం చేయడం వల్ల పరిసరాల నుంచి ప్రతికూల శక్తి తొలగిపోవడమే కాకుండా, శరీరానికి అనేక ప్రయోజనాలు కూడా అందుతాయి. ఉప్పు నీటితో స్నానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం.. స్నానపు నీటిలో ఉప్పు కలిపి స్నానం చేయడం వల్ల చర్మం మురికి శుభ్రమవుతుంది. ఇది మృతకణాలను పూర్తిగా తొలగిస్తుంది. వేసవిలో చెమట వల్ల కలిగే రింగ్‌వార్మ్, దురద మొదలైన చర్మ వ్యాధుల నుంచి ఉపశమనం కలుగుతుంది. ఇది చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చడంలో కూడా సహాయపడుతుంది. అంతే కాకుండా ఉప్పులో ఉండే యాంటీ బాక్టీరియల్ లక్షణాలు చర్మాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. పరిగెత్తేటప్పుడు, నడిచేటప్పుడు శరీరంలో ఎక్కడైనా నొప్పి అనిపిస్తే, గోరువెచ్చని నీటిలో ఒక టేబుల్ స్పూన్ ఉప్పు కలిపి స్నానం చేయాలి. ఇది కీళ్ల నొప్పి, మోకాలి నొప్పి,వెన్నునొప్పి నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. గోరువెచ్చని నీటిలో ఉప్పు కలిపి స్నానం చేయడం వల్ల వాపు కూడా తగ్గుతుంది. ప్రతిరోజూ స్నానం నీటిలో ఉప్పు కలిపి స్నానం చేయడం వల్ల అలసట, ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇది అలసటను దూరం చేసి శరీరానికి ఉత్సాహాన్ని ఇస్తుంది. ఉప్పు కలిపిన నీటితో స్నానం చేయడం వల్ల శరీరం నుంచి విషాన్ని బయటకు పంపుతుంది. అదనంగా ఇది శరీరంలో మంట, దురద, వాపు వంటి సమస్యల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. ఉప్పులో శుభ్రపరిచే లక్షణాలు ఉన్నందున, స్నానపు నీటిలో చిటికెడు ఉప్పు వేసి స్నానం చేయడం వల్ల శరీరం నుంచి ప్రతికూల శక్తి, మలినాలను తొలగించడంలో సహాయపడుతుంది. ముందుగా ఒక బకెట్ తీసుకొని దానిని నీటితో నింపాలి. ఈ నీటిలో ఒక టేబుల్ స్పూన్ ఉప్పు వేసి 15 నిమిషాలు అలాగే ఉంచాలి. నీటిలో ఉప్పు కలిసిన తర్వాత స్నానం చేయాలి. ఉప్పు నీటితో స్నానం చేయడం వల్ల చర్మానికి మేలు జరగడమే కాకుండా ప్రతికూల శక్తిని తొలగించడంలో కూడా సహాయపడుతుంది.

## రోజుకో దానిమ్మ పండు తినడం వల్ల శరీరంలో జరిగే మార్పులు



రోజూ ఒక దానిమ్మ పండు తినడం వల్ల గుండె అనేక ప్రయోజనాలు లభిస్తాయి. దానిమ్మలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు శరీరాన్ని ఎన్నో వ్యాధుల నుంచి కాపాడతాయి. ఈ సూపర్‌ఫుడ్‌ను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని సాధించవచ్చు. తాజా దానిమ్మ గింజలు లేదా రసం తీసుకోవడం శరీరానికి సహజ శక్తిని, ఆరోగ్యాన్ని అందిస్తుంది. దానిమ్మ పండు రుచికరమైన రుచితోపాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే సూపర్‌ఫుడ్. ఇందులో విటమిన్ సి, విటమిన్ కె, ఫోలేట్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. రోజూ ఒక దానిమ్మ పండు తినడం వల్ల శరీరంలో జరిగే మార్పులు, దాని ఆరోగ్య ప్రయోజనాలను వివరంగా తెలుసుకుందాం. దానిమ్మలోని పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి రక్తనాళాలలో ఫలకం ఏర్పడకుండా నిరోధించి, రక్త ప్రవాహాన్ని సాఫీగా చేస్తాయి. రోజూ దానిమ్మ తినడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది, కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. దానిమ్మ రసం లేదా గింజలను తీసుకోవడం గుండెకు రక్షణ కవచంలా పనిచేస్తుంది. దానిమ్మలో విటమిన్ సి అధికంగా ఉంటుంది, ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. రోజూ ఒక దానిమ్మ తినడం వల్ల శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యం పెరుగుతుంది. యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించి, కణాల నష్టాన్ని నివారిస్తాయి.



# 'హిట్ 3'తో రెండు రికార్డులు బ్రేక్ చేసిన నాని

హీరో నాని నుంచి లేటెస్ట్ గా 'హిట్ 3' సినిమా వచ్చింది. మే 01న రిలీజైన ఈ చిత్రానిక రెండు రోజుల్లోనే రూ.62 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు వచ్చాయి. మూవీపై కొందరికి నచ్చనప్పటికీ.. ఓవరాల్ గా మాత్రం థియేటర్లకు జనాలు వెళు_న్నారు. ఈ క్రమంలోనే నాని రెండు సరికొత్త రికార్డ్స్ సృష్టించాడు. గత కొన్నాళ్ల నుంచి తన ప్రతి సినిమాతో ఆకట్టుకుంటున్న నాని.. ఓవర్సీస్ అంటే విదేశాల్లోనూ తెలుగు ప్రేక్షకుల్ని ఫుల్ గా ఎంటర్ టైన్ చేస్తున్నాడు. హిట్ 3తో వరసగా 11వ సారి మిలియన్ మార్క్ వసూళ్లు సాధించాడు. ఈ క్రమంలోనే మహేశ్ బాబు సరసన చేరాడు. ఇంతకు ముందు మహేశ్ ఈ ఘనత సాధించాడు. మరోవైపు 5 కంటే ఎక్కువగా 1.5 మిలియన్ డాలర్ వసూళ్లు సాధించిన హీరోగానూ నాని నిలిచాడు. ఈ లిస్టులో ఇంతకు ముందు మహేశ్ బాబు, ప్రభాస్, అల్లు అర్జున్, ఎన్టీఆర్ ఉన్నారు. ఇప్పుడు నాని కూడా వాళ్లతో చేరిపోయాడు. నాని అందరూ మీడియం రేంజ్ హీరో అంటున్నారు గానీ ఓవర్సీస్ లో వసూళ్లు చూస్తుంటే స్టార్ హీరోలకు ఏ మాత్రం తగ్గట్లేదని అనిపిస్తుంది. హిట్ 3 విషయానికొస్తే.. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కంటే వయలెన్స్ ఎక్కువుందనే టాక్ వస్తోంది. నాని కూడా ఈ విషయం ముందే చెప్పాడు. కాబట్టి ఈ తరహా రక్తపాతం సినిమాలు నచ్చేవాళ్లు హిట్ 3కి వెళ్తున్నారు. దీని తర్వాత అంటే త్వరలో 'ద ప్యారడైజ్' సెట్స్ లో నాని అడుగుపెట్టబోతున్నాడు. అనంతరం డైరెక్టర్ సుజీత్ తో ఓ మూవీ చేస్తాడు.



# అల్లు అర్జున్ బాడీ ట్రాన్స్ఫర్మేషన్ కోసం బరిలోకి దిగిన ప్రముఖ ఫిట్‌నెస్ ట్రైనర్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన తదుపరి చిత్రం కోసం సన్నద్ధమవుతున్నారు. కోలీవుడ్ సంచలన దర్శకుడు అట్లీ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమా కోసం ఆయన ప్రత్యేకంగా కసరత్తులు చేస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ యొక్క స్క్రిప్ట్ కూడా పూర్తయింది. అంతేకాకుండా, అల్లు అర్జున్ ఈ చిత్రంలో మూడు విభిన్న పాత్రల్లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం, ప్రముఖ ఫిట్‌నెస్ ట్రైనర్ లాయిడ్ స్టీవెన్స్ ఈ సినిమా కోసం అల్లు అర్జున్‌కు శిక్షణ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. స్టీవెన్స్‌కు టాలీవుడ్‌లో మంచి అనుభవం ఉంది. గతంలో ఆయన ఎన్టీఆర్, మహేష్ బాబు వంటి స్టార్ హీరోలతో కలిసి విజయవంతమైన చిత్రాలకు పనిచేశారు. టాలీవుడ్ సర్కిల్లో ఆయన అనుభవజ్ఞులైన ఫిట్‌నెస్ నిపుణులు. అయితే తాను అల్లు అర్జున్‌తో పని చేయబోతున్నట్లు స్టీవెన్స్ వెల్లడించాడు. ఈ విషయాన్ని స్వయంగా లాయిడ్ స్టీవెన్స్ ఈరోజు – ద్వారా ధృవీకరించారు. అల్లు అర్జున్‌తో కలిసి పనిచేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఏఏ22 అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ఒక శక్తివంతమైన డాన్ మరియు మాఫియా నేపథ్యంలో సాగుతుందని సమాచారం. ఈ సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. భారీ బడ్జెట్‌తో సన్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని నిర్మించనుంది. యువ తమిళ సంగీత దర్శకుడు సాయి అభ్యంక్కర్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. అల్లు అర్జున్ మరియు అట్లీ కాంబినేషన్‌లో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌పై టాలీవుడ్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. లాయిడ్ స్టీవెన్స్ రాకతో అల్లు అర్జున్ సరికొత్త లుక్‌లో కనిపించనున్నారని అభిమానులు ఆశిస్తున్నారు.



# ఓటీటీలో రాబిన్?హుడ్.. ప్రకటనతో క్లారిటీ

నితిన్, శ్రీలీల హీరోహీరోయిన్లుగా నటించిన రాబిన్?హుడ్ మూవీ ఓటీటీలోకి రానుంది. ఈ ఏడాదిలో మార్చి 28న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్‌గా నిలిచింది. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మంచి అంచనాలతో థియేటర్స్‌లోకి వచ్చింది. అయితే, మొదటిరోజే మిక్స్ టాక్ రావడంతో అనుకున్నంత కలెక్షన్స్ రాబట్టలేకపోయింది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేనీ, రవిశంకర్ ఈ మూవీని నిర్మించారు. ఇందులో నితిన్, శ్రీలీలతో పాటు రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిశోర్, కేతిక శర్మ మెప్పించగా.. ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ క్యామియో రోల్‌తో కనిపించారు. రాబిన్?హుడ్ సినిమా జీ తెలుగు టీవీ ఛానెల్?లో మే 10వ తేదీన సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానున్నట్లు ఒక పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుంది. అయితే, జీ5 అప్‌కమింగ్ సినిమాల విభాగంలో మే 10న ఓటీటీ విడుదల కానుందని ఒక ప్రకటన ఉంది. కొద్దిరోజులుగా జీ నెట్‌వర్క్ ఇలాంటి స్ట్రాటజీనే అమలు చేస్తోంది. కొత్త సినిమాలను టీవీ ప్రీమియర్, ఓటీటీ స్ట్రీమింగ్‌కు ఒకేసారి విడుదల చేస్తుంది. గతంలో సంక్రాంతికి వస్తున్నాం సినిమా విషయంలో కూడా ఇదే ప్లాన్‌ను జీ తెలుగు అమలు చేసింది. ఇప్పుడు రాబిన్‌హుడ్ చిత్రం విషయంలోనూ దానిని అమలు చేస్తున్నట్లు అర్థం అవుతుంది. మే 10 నుంచి జీ తెలుగు ఓటీటీలో ఈ మూవీ స్ట్రీమింగ్ కానున్నట్లు ఫైనల్ అయింది. సుమారు రూ. 50కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ. 10 కోట్లు కూడా రాబట్టలేదని టాక్. రామ్ (నితిన్) అనాథ. చిన్నప్పుడు అతన్ని ఓ పెద్దాయన హైదరాబాద్‌లోని ఓ అనాథ ఆశ్రమంలో చేర్పిస్తాడు. అక్కడ తినడానికి తిండిలేక ఇబ్బందిపడుతున్న తోటి పిల్లల కోసం దొంగగా మారతాడు. పెద్దయ్యాక 'రాబిన్‌హుడ్' పేరుతో ధనవంతుల ఇళ్లలో చోరీలు చేస్తుంటాడు. అతన్ని పట్టుకోవడం కోసం రంగంలోకి దిగిన పోలీసు అధికారి విక్టర్(షైన్ చాం టాకో) ఈగోని దెబ్బతీస్తూ ప్రతిసారి దొరికినట్లే దొరికి తప్పించుకుంటాడు. దీంతో విక్టర్ రాబిన్‌ని పట్టుకోవడమే టార్గెట్‌గా పెట్టుకుంటాడు.

# ఎవరినీ బాధపెట్టే ఉద్దేశం తనకు లేదు

## ట్రైబల్ వ్యాఖ్యలపై క్షమాపణలు తెలిపిన విజయ్ దేవరకొండ

టాలీవుడ్ సినీ నటుడు విజయ్ దేవరకొండ ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయిన విషయం తెలిసిందే. గత నెల 26న జరిగిన తమిళ హీరో సూర్య నటించిన 'రెట్రో' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. ట్రైబల్ అనే పదం వాడడు. అయితే ఈ వ్యాఖ్యలు ఆదివాసులను అవమానించేలా ఉన్నాయని ట్రైబల్స్ లాయర్స్ అసోసియేషన్ బాపూనగర్ అధ్యక్షుడు కిషన్‌రాజ్ చౌహాన్ ఆరోపించడంతో పాటు హైదరాబాద్ లోని ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గిరిజనులను అవమానించేలా మాట్లాడడం దారుణమని, విజయ్ దేవరకొండపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు ఈ వ్యాఖ్యలను పలు ఆదివాసి సంఘాలు తప్పుబట్టడమే కాకుండా క్షమాపణలు చెప్పాలని కోరాయి. తాజాగా ఈ వివాదంపై విజయ్ దేవరకొండ క్షమాపణలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా షెడ్యూల్డ్ తెగల వారిని తాను ఎంతో గౌరవిస్తానని, వారిని దేశంలో అంతర్భాగంగా భావిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఎవరినీ బాధపెట్టే లేదా లక్ష్యంగా చేసుకునే ఉద్దేశం తనకు ఏమాత్రం లేదని విజయ్ తేల్చి చెప్పారు. అలాగే దేశం ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చే సమయంలో, తన సోదరుల వలె భావించే భారతీయులలో ఏ ఒక్క వర్గాన్ని కూడా తాను ఉద్దేశపూర్వకంగా ఎలా వేరు చేస్తానని ఆయన ప్రశ్నించారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.